జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

# కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 26-10-2025





3 లో..

## ఎస్.ఐ.ఆర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



## వంద శాతం మా ప్యానలే గెలుస్తుంది

5 లో..

బ్యాంకు డిపాజిట్లను మూడింతలు పెంచుతాం

నాలుగు కొత్త బ్రాంచ్ లను ఏర్పాటు చేస్తాం

కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

2 లో..




- రిజర్వేషన్లు అనుకూలించెనా
- అయోమయంలో స్థానిక లీడర్లు
- కోర్టు తీర్పుతో సైలెంట్ మూడ్ లోకి వెళ్లిన నేతలు

రామడుగు,అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):

నేతల ఆశలు అడియాసలేనా అన్నట్లుగా వారి భవితవ్యం మారింది.బీసీ

# నేతల ఆశలు అడియాశలేనా..?

రిజర్వేషన్లతో రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలను రిజర్వేషన్లు మారిన సంగతి విధితమే. అట్టి రిజర్వేషన్లతో ప్రభుత్వం ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేయగా ఒక్కసారిగా నేతలకు రిజర్వేషన్ అనుకూలించడంతో హుటాహుటిన ప్రచారం ప్రారంభించి గ్రామాల్లో పలకరించని వారితో మాటలు కలిపి ఓట్లను అభ్యర్థించారు. ఒక్కసారిగా కోర్టు రిజర్వేషన్లపై స్టే విధించడంతో నేతల ఆశలు అడియాశలు అయ్యాయనీ కనిపిస్తుంది.దీంతో అధికార,ప్రతిపక్ష నేతలు ఒక్కసారిగా సైలెంట్ మూడ్ లోకి వెళ్లిపోయారు.

మిగతా 13లో...






## విష ప్రచారాన్ని నమ్మవద్దు...

- రైతు సంక్షేమమే ధ్యేయం
- కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సత్యం

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఏజీఎం రాకేష్**



**కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 25:ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన లోమిత నిర్మల. గత సంవత్సరంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో. 21 వేల ఎనిమిది వందల మూడు రూపాయలు పాలేసి చెల్లించారు ఇటీవల నిర్మల మృతి చెందింది మృతురాలికి. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ద్వారా మంజూరైన మూడు లక్షల 76 వేల 500 రూపాయల చెక్కును. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఏ జి ఎంరాకేష్ ల చేతుల మీదుగా శనివారం రోజున నామినికి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య. మాజీ సర్పంచ్లు మాదాసి సతీష్. పొన్నమనేని దేవేందర్ రావు. ఆ రెల్లి సుజాత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేతల ఆశలు అడియాశలేనా

**- రిజర్వేషన్లు అనుకూలించెనా**

**- అయోమయంలో స్థానిక లీడర్లు**

**- కోర్టు తీర్పుతో సైలెంట్ మూడ్ లోకి వెళ్లిన నేతలు**






**రామడుగు,అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** నేతల ఆశలు అడియాసలేనా అన్నట్లుగా వారి భవితవ్యం మారింది. బీసీ రిజర్వేషన్లతో రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలను రిజర్వేషన్లు మారిన సంగతి విధితమే. అట్టి రిజర్వేషన్లతో ప్రభుత్వం ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేయగా ఒక్కసారిగా నేతలకు రిజర్వేషన్ అనుకూలించడంతో హుటాహుటిన ప్రచారం ప్రారంభించి గ్రామాల్లో పలకరించని వారితో మాటలు కలిపి ఓట్లను అభ్యర్థించారు. ఒక్కసారిగా కోర్టు రిజర్వేషన్లపై స్టే విధించడంతో నేతల ఆశలు అడియాశలు అయ్యాయనీ కనిపిస్తుంది. దీంతో అధికార,ప్రతిపక్ష నేతలు ఒక్కసారిగా సైలెంట్ మూడ్ లోకి వెళ్లిపోయారు.

**- జంప్ జిలానీలకు అనుకూలించని రిజర్వేషన్లు.** ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా ఎలాగైనా చక్రం తిప్పాలి అని రామడుగు మండలంలో అధికార పార్టీ టికెట్ కోసం కొందరు నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి సమయం నిర్ణయించుకున్నారు. కానీ ఒక్కసారిగా హైకోర్టు రిజర్వేషన్లపై స్టే విధించడంతో ఇప్పుడు ఆ నేతల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అంతేకాకుండా కొందరు అధికార పార్టీ నేతలు టికెట్టు నాకు వస్తుందంటే నాకు వస్తుంది అని గ్రామాలలో ఎన్నికల ప్రచారం కూడా నిర్వహించారు. అంతేకాకుండా జెడ్పిటిసి గా నిలబడదాం అనుకున్న వారు ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే గ్రామాలలో పరామర్శలు,పలకరింపులు మొదలుపెట్టి పార్టీ టికెట్టు తనకే వస్తుందని ధీమాతో ఉన్నారు. అంతేకాకుండాబీసీ రిజర్వేషన్ల మార్పుతో రామడుగు మండలంలో కొందరి బడానేతలకు రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో జెడ్పిటిసి అభ్యర్థిని ఎవరిని నిడబెట్టాలో అని అధికార ప్రతిపక్ష నేతలు తలలు పట్టుకున్నారు. మరి కోర్టు రిజర్వేషన్ల మార్పుపై స్టే విధించడంతో ఇప్పుడు నేతలు రిజర్వేషన్లు తమకే అనుకూలంగా వస్తాయని ధీమాతో ఉన్నారు. రిజర్వేషన్లపై నేతల భవితవ్యం దాగున్నదని తెలుస్తోంది.

## విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడేది అఖిల భారత విద్యార్థి సమాఖ్య



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సహస్ర జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం చెప్పట్టారు. శనివారం ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో సహస్ర జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్ ,మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోని అతి పురాతన విద్యార్థి సంఘంలో ఒకటి దీనిని 1936 ఆగస్టు 12న లక్నోలో స్థాపించారు. ప్రారంభంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా ఇది విద్యార్థులలో దేశభక్తిని నింపింది ప్రస్తుతం ఇది భారత కమ్యూనిస్టు పార్టీతో అనుబంధంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై 20 నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. సిరిసిల్లలోని సహస్ర జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఏఐఎస్ఎఫ్ అండగా ఉంటుందని అన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రవేటు దీపావళిలోగా 600 కోట్లు రిలీజ్ చేస్తామని తర్వాత 600 కోట్లు రిలీజ్ చేస్తామని మాయమాటలు చెప్పి మాట తప్పింది ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ జిల్లా, కార్యదర్శి మంద అనిల్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ధాన్యమైన విత్తనాలు




**రామడుగు,అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** గ్రామ గ్రామాన రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం రామడుగు మండల వ్యవసాయ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త రాంప్రసాద్ మాట్లాడుతూ వల్ల కలిగే ప్రయోజనాలు,పురుగుల, తెగుళ్ల యాజమాన్యంగురించివివరించారు. అనంతరం ఉషారాణి మాట్లాడుతూ విత్తనోత్పత్తి క్షేత్రాల్లో బేరుకులు తీసివేత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని త్రివేదిక, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్,రైతులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలి

**స్లాట్ బుక్ చేసుకున్న వారు వచ్చేలా సమాచారం చేరవేయాలి**

**సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**



**రాజన్నసిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో లిక్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ కార్డుల జారీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు. సెర్ప్ సీఈవో మాట్లాడారు. సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. అర్హులైన వారికే సదరం సర్టిఫికెట్ అందించేలా చూడాలని ఆదేశించారు. అన్ని వైద్య కళాశాలలు, దవాఖానల్లో వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించుకోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటవెంటనే నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వైకల్య నిర్ధారణ పరీక్షలు, యూడీ ఐడీ కార్డుల జారీలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మొదటి స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా రెండో స్థానంలో ఉందని తెలిపారు. జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తాం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వైకల్య నిర్ధారణ పరీక్షల కేంద్రాల్లో వసతులు కల్పిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ తెలిపారు. శిబిరాల సమాచారం దరఖాస్తు చేరవేస్తామని వివరించారు. అప్లికేషన్లు పెండింగ్ లో లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డీపీఎం వంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూకలమర్రిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేములవాడ, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి):** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే సన్న రకం వరి ధాన్యం పండించిన రైతులకు 100 కిలోలకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దొండు వరి ధాన్యంకు కనీస మద్దతుగా ధర కల్పించి, రైతులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ రూరల్ అధ్యక్షులు వకుళ భరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ పాలకుర్తి పర్శరాములు, మాజీ ఎంపీటీసీ బొడ్డు శంకరమ్మ రాములు, ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, వేములవాడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రొమాల ప్రవీణ్, నూకలమర్రి మాజీ



సర్పంచ్ పిట్టల వెంకటేష్, ఏజీపి బొడ్డు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ సోమినేని బాలు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడపెల్లి అనిల్, నాయకులు నాగుల మల్లయ్య, వేములవాడ సొసైటీ సొసైటీ ఇంచార్జ్ లక్ష్మన్, సొసైటీ డైరెక్టర్ గుగులోత్ బాలవ్వ, వీర్య నాయక్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలను ప్రారంభించిన నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 25( ప్రజాజ్యోతి):** స్థానిక భగత్ నగర్ లోని స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీలో కరీంనగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, అకాడమీ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన అండర్ 19 బాల బాలికల ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎంపిక పోటీలను కాంగ్రెస్ నాయకులు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యారంగంతో పాటు క్రీడారంగంలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహం అందించాలని, క్రీడారంగంలో నైపుణ్యం పొందడానికి కావలసిన వనరులను సమకూర్చి వాటిలో నిష్ణాతులుగా చేయాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లలకు ఇష్టమైన క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించి వివిధ స్థాయిలలో పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం



అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ అరుణ్ తేజ , పిఇటిలు పిడిలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్థ శాస్త్ర విభాగంలో కె. విద్యా సాగర్ కి పరిశోధక పట్టా

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 25( ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయంలోని విశ్వవిద్యాలయ కళలు, సామాజికశాస్త్ర కళాశాల లోని అర్థ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీని పరిశోధక విద్యార్థి కె. విద్యా సాగర్ కి అందజేశారు. తన పరిశోధన గ్రంథం "పాట్టన్ ఆఫ్ హౌస్ హోల్డ్ ఎక్సపెండిచర్ ఆన్ ఎడ్యుకేషన్: ఏ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశం తీసుకొని అర్థ శాస్త్ర విభాగాధిపతి డా. కోడూరి శ్రీవాణి పర్యవేక్షణలో పరిశోధన చేసి బహిరంగ మౌఖిక



పరీక్షలో నిరూపించించిన గ్రందానికి డాక్టరేట్ డిగ్రీకి (పరిశోధక పట్టాకు) అర్హత సాధించినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ డిగ్రీకి సహకరించిన అర్థ శాస్త్ర విభాగ బి.ఓ.ఎస్ ఆచార్య ఎం. వర ప్రసాద్ కి, విశ్వవిద్యాలయ ఉపకులపతికి,రిజిస్ట్రార్ జాస్తి రవి కుమార్ కి, అధ్యాపకులకు పరిశోధక విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్.ఐ.ఆర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

**. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 25( ప్రజాజ్యోతి):** ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి





వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

# మన స్థాపంతో మహిళ ఆత్మహత్య

**వేములవాడ, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి):** చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన గొట్టే పరిమళ (36) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లో కెళితే గొట్టే పరిమళ దేవుని తండా గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తుంది. పరిమళ గర్భసంచిలో గడ్డలతో బాధపడుతుంది. పలు ఆసుపత్రుల చుట్టూ తిరిగినా కడుపునొప్పి తగ్గలేదు. దీంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో బెడ్ రూంలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. మృతురాలి భర్త ఆర్టీసీ బస్సు డ్రైవర్ గా పనిచేస్తుండగా, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చందుర్తి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఆర్య వైశ్య సత్రం సందర్శన



**వేములవాడ, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి):** వేములవాడఆర్య వైశ్య సత్రంను శనివారం. సిద్దిపేట జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులుసందర్శించిన తణుకు ఆంజనేయులు, హుస్నాబాద్ ఆర్య వైశ్య అన్నప్రసాద వితరణ ట్రస్ట్ అధ్యక్షులు చందా శ్రీనివాస్, సెక్రటరి కొండ్లే రాజేశ్వర్, హుస్నాబాద్ ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు గౌరిశెట్టి సత్యనారాయణ, సభ్యులు మోటూరి శ్రీనివాస్, హుస్నాబాద్‌సింగిల్ విండో చైర్మెన్‌బొలిశెట్టి శివయ్యలుసందర్శించారు. ఈ సందర్భంగా చందా శ్రీనివాస్, మోటూరి శ్రీనివాస్ లు 2,556 రూపాయల విరాళం చెల్లించి, శాశ్వత సభ్యులుగా చేరారు. అనంతరం ఈ సందర్భంగా వారిని సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ నూతన సత్రం భవన నిర్మాణానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

# అకాల వర్షాల వల్ల రైతులను ఆదుకోవాలి

**- కొనుగోలు కేంద్రాల వద్ద సదుపాయాలు కల్పించాలి**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంటల జితేందర్ రెడ్డి**

**రామడుగు, అక్టోబర్25(ప్రజా జ్యోతి) :** అకాల వర్షాలతో రైతులకు పంట నష్టం కలుగుతున్నదని రైతులను వెంటనే ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం రామడుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించాలని, హమాలీల కొరత లేకుండా చూడాలని,అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఇబ్బంది కలవకుండా ధాన్యాన్ని వెనువెంటనే తూకం జరపాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని సైతం కోత విధించకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రతిమలో ముగిసిన చిన్నపిల్లల గుండే వ్యాధుల శిబిరం

## -13 మంది చిన్నారులకు ఉచిత గుండె శస్త్ర చికిత్సలు



**కరీంనగర్ రూరల్,అక్టోబర్ 25,ప్రజాజ్యోతి:** అత్యంత క్లిష్టతరమైన గుండె సమస్యలున్న 13 మంది చిన్నారులకు కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రిలో ఉచితంగా గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించారు.ప్రతిమ ఫౌండేషన్, హీలింగ్ లిటిల్ హార్ట్స్- లండన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 19 అక్టోబర్ నుండి 25 అక్టోబర్ వరకు ఈ శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు ప్రతిమ ఆసుపత్రి ఇన్చార్జ్ డాక్టర్ అమిత్ బాబు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణలో గుండె వ్యాధులతో బాధపడుతున్న చిన్న పిల్లలకు శస్త్రచికిత్సలు చేయించాలనే ఉత్తమమైన ఆలోచన తో హీలింగ్ లిటిల్ హార్ట్స్- లండన్ కు సంబంధించిన వైద్య నిపుణులు మన జగిత్యాల పుత్రుడు డాక్టర్ రమణ దన్నపనేని సంప్రదించి ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఈ శస్త్ర చికిత్స శిబిరం నిర్వహించినట్లు తెలిపారు,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలోనూ ఏ రూరల్ మెడికల్ కాలేజీలోను ఇంతవరకు ఇటువంటి శిబిరాలు ప్రారంభించబడలేదని ఇప్పటికే ప్రతిమ వైద్య కళాశాలలోను 1,000 పైగా ఓపెన్ హార్ట్ సర్జరీలు 4,200 పైగా ఏంజియో ప్లాస్టిలు, స్టెంట్లు పేస్ మేకర్స్ లాంటి అత్యాధునికమైన చికిత్సలు పేద ప్రజలకు అందించడం జరిగిందన్నారు.ఈ శిబిరాల ద్వారా 119 చిన్నపిల్లల గుండె వ్యాధులకు శస్త్ర చికిత్సలు నిర్వహించి ప్రతిమ వైద్యకళాశాల మరో కొత్త మైలురాయిని దాటిందని.పేర్కొన్నారు,తెలంగాణలో గుండె వ్యాధులతో బాధపడుతున్న ప్రతి చిన్నారికి శస్త్ర చికిత్స అందుబాటులోకి తేవాలనేది ఆలోచనగా బోయినపల్లి వినోద్ కుమార్,ప్రతిమ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ హరిణి,ప్రతిమ సంస్థల అధినేత బోయినపల్లి శ్రీనివాసరావు ఆశయాలను నెరవేరుస్తున్నామని తెలిపారు,ఈ శిబిరంలో కళ్యాణ్ చక్రవర్తి హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్,లండన్ నుండి వచ్చిన డాక్టర్ రమణ దన్నపునేని వారి వైద్యబృందం డాక్టర్ ఆకుల విద్య సాగర్ కార్డియాలజిస్ట్,డాక్టార్ ప్రవీణ్ కుమార్,పున్న కార్డియాలజిస్ట్, డాక్టర్ రాజా సుమన్ దత్త సిటీ సర్జన్,డాక్టర్ అమిత్ కుమార్ హెచ్. ఒడి. హాఫ్ పీడియాట్రిక్స్,డాక్టర్ నిఖిల్, హెచ్.ఒడి.హాఫ్ అనేస్తేషియాలజీ, పుర ప్రముఖులు,ప్రతిమ వైద్యకళాశాల ప్రతినిధులు, డాక్టర్. హరిణి, ప్రతిమ ఫౌండేషన్ ఫౌండర్, డాక్టర్ సి.ఎన్.ప్రసాద్ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ కిషన్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్, బి.రామచంద్ర రావు, చీఫ్ అడ్మినిట్రేటివ్ ఆఫీసర్,ప్రసాద్‌రావు, రిజిస్ట్రార్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,తదితరులు పాల్గొన్నారు.




# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ.




**చిగురుమామిడి అక్టోబర్25(ప్రజా జ్యోతి):** హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న 62మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు చేతుల మీదుగా శనివారం అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను,పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులను,పదవ తరగతి విద్యార్థులకు గణితము,సైన్స్ టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించారు.పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చిన స్కూల్ టాపర్స్కు మండల స్థాయిలో ప్రోత్సాహాలు అందించడం,మధ్యాహ్న భోజన కార్మికులకు స్కావెంజర్స్ కు చీరలు ఇవ్వడం, చేతిరాత పోటీలు నిర్వహించి మంచి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించడం అభినందనీయమని తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు చేస్తున్న సేవలు అమూల్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జ్యోతి,ఉపాధ్యాయులు బి శంకర్, వి కవిత,పి షర్మిల,వి చంద్రశేఖర్, పి.జ్యోతి,ఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా నవభారతి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రారంభం



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 25( ప్రజాజ్యోతి):** నవభారతి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హోమ్ కేర్ ప్రొడక్ట్స్ ను శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా మదర్ డిపోను కరీంనగర్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత్ ప్రొడక్ట్స్ అందరూ వాడాలని, మిగతా ప్రొడక్ట్స్ కంటే తక్కువ ధరలతో కొనుగోలుదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వీటిలో హోమ్ కేర్, కార్ కేర్, హౌస్ కీపింగ్ , డిస్పోజబుల్ ప్రొడక్ట్స్ అందుబాటులో ఉన్నాయని మార్కెట్లో రన్నింగ్ లో ఉన్న అన్ని ప్రొడక్ట్స్ కంటే తక్కువ ధరలకు ఎక్కువ ఆరోగ్యాన్ని, శుభ్రతను అందజేస్తుందని, డి మార్ట్ లాంటి కంపెనీలు పెద్దపెద్ద సిటీలలోనే అవైలబుల్ గా ఉన్నాయని, నవభారతి కంపెనీ తెలంగాణ మొత్తం చిన్న చిన్న మండలాలలో సైతం అవైలబుల్ గా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. మిగతా ప్రొడక్టుల కంటే నవ భారతి ప్రొడక్ట్స్ వన్ ప్లస్ వన్ ఆఫర్ పైన సగం ధరకే వస్తాయని పర్యావరణానికి కానీ, ఆరోగ్యానికి కానీ, హాని కలగకుండా ఈ ప్రొడక్ట్స్ ఉన్నాయని అన్నారు, ప్రభుత్వం మేకిన్ ఇండియా విధానాన్ని ఫాలో అవ్వాలని వేరే దేశం వస్తువులని వాడకుండా మన దేశంలో తయారైనటువంటి వస్తువులను వాడి ఆరోగ్యంగా ఉండాలని అలాగే ఈ కంపెనీ నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తుందని, ఈ సంస్థ తెలంగాణ అంతా సప్లై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎం ఎల్ సీ జీవన్ రెడ్డి, దొడ్డే సుందరం, మహమ్మద్ నవీద్ భాష, పంకజ్ సింగ్ రాజ్ పుట్, నవ భారత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంఛార్జి కలెక్టర్ కు ఈఓ రమాదేవి శుభాకాంక్షలు




**వేములవాడ, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్లజిల్లా ఇంఛార్జి కలెక్టర్ గా అదనపు భాద్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్ ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ను ఈఓ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ ను శాలువాతో సత్కరించి,రాజన్న ప్రసాదం అందజేసారు.ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు వివరించారు.

# సింగిల్ విండో పాలకవర్గ సమావేశం

**చొప్పదండి,అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సమావేశం సంఘ కార్యాలయంలో శనివారం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వన్ మెగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు తీర్మానం చేశారు.



చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ 2024- 25 సంవత్సరానికి గాను సంఘం నికర లాభం రు. 3 కోట్ల 41 లక్షలు వచ్చిందని దీనికి కృషి చేసిన పాలకవర్గానికి, సిబ్బందికి అభినందనలు తెలిపారు. సంఘ సభ్యులైన రైతులందరూ తాము తీసుకున్న అప్పులు సకాలం లో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడుతున్నందు వల్లే ఇదంతా జరిగిందని అన్నారు. సంఘం ద్వారా ప్రస్తుత సీజన్లో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కూడా సేకరించడం జరుగుతుందని, మద్దతు ధర రూ.2400 ఉందని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్ ,పాలకవర్గ సభ్యులు నాంపల్లి మల్లయ్య , మంగలారమ్ మల్లారెడ్డి, దుర్గం పద్మ ,బండారి కొమురయ్య, సత్తు నరసయ్య, రేవల్లి బాలయ్య, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

**ధర్మారం,అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నర్సింగాపూర్ గ్రామ శ్రీకృష్ణ దేవాలయ పురోహితులు ఏలేశ్వరం వర్షిత్ శర్మ తన పుట్టినరోజు సందర్భంగా మూడు వేల రూపాయల విలువైన పరీక్ష ఫ్యాడ్ లు, పెన్నులు,పెన్సిల్స్,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతిమల్లన్న,ఉన్నతపాఠశాలఇంచార్జిప్రధానోపాధ్యాయురాలుసరిత,ఉపాధ్యాయులు శ్రీలత, శారద,సునిల్,అరుణశ్రీ,స్థానిక పురోహితులు విజయగిరి బ్రహ్మాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# వంద శాతం మా ప్యానలే గెలుస్తుంది

**బ్యాంకు డిపాజిట్లను మూడింతలు పెంచుతాం**

**నాలుగు కొత్త బ్రాంచ్ లను ఏర్పాటు చేస్తాం**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**




**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జగిత్యాల అర్బన్ బ్యాంకు ఖాతాదారులు సభ్యుల సహకారంతో వంద శాతం తమ ప్యానల్ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. తమ ప్యానెల్ అభ్యర్థులు మంచి అనుభవం మంచి ఆశయం ఆలోచన కలిగిన వారు అని పేర్కొన్నారు. విజయం సాధించిన తర్వాత అర్బన్ బ్యాంకును అద్భుతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన నీతిమంతమైన పాలన అందిస్తామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వెలిచాల ప్రజా కార్యాలయంలో అర్బన్ బ్యాంకు ప్యానెల్ అభ్యర్థులతో కలిసి వెలిచాల రాజేందర్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేందర్ రావు తమ ప్యానల్ అభ్యర్థులను ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కరీంనగర్ అర్బన్ బ్యాంకుకు ఎన్నికలు జరగలేదన్నారు. బ్యాంకుకు సంబంధించిన వివిధ అలిగేషన్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఒకరిపై ఒకరు ఈ విషయంలో దుమ్మెత్తి పోసుకున్నారని చెప్పారు. కోర్టులో కేసులు నడవడం వల్ల ఎన్నికలకు జాప్యం జరిగిందన్నారు. తిరిగి మళ్లీ కోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికలు జరుగుతున్నాయని వివరించారు. తమ ప్యానల్ అభ్యర్థులు గెలిచిన తర్వాత అర్బన్ బ్యాంకు ను పూర్తిస్థాయిలో సంస్కరిస్తామని స్పష్టం చేశారు. ఖాతాదారులు సభ్యులకూ భద్రత కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం అర్బన్ బ్యాంకులో 92 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని తమ ప్యానల్ గెలిస్తే ఈ డిపాజిట్లను మూడింతలుగా అయ్యేలా చేస్తామన్నారు. అదేవిధంగా నాలుగు కొత్త బ్రాంచ్ ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. హుస్నాబాద్ చొప్పదండి హుజురాబాద్ జమ్మికుంటలో కొత్త బ్రాంచ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఖాతాదారులకు నిజాయితీగా సేవలందించేందుకు తమ ప్యానల్ అభ్యర్థులు కృషి చేస్తారని రాజేందర్రావు పేర్కొన్నారు. ఇతర బ్యాంకుల కంటే అర్బన్ బ్యాంకుకు మంచి పేరు తీసుకొస్తామని ఖాతాదారులకు త్వర త్వరగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తెలిపారు. తమ ప్యానల్ గెలిస్తే అర్బన్ బ్యాంకు అభివృద్ధికి ఏ విధంగా దోహదపడుతుందో ఖాతాదారులకు సభ్యులకు భరోసా కల్పించేందుకు అద్భుతమైన మేనిఫెస్టోను రూపొందిస్తామని పేర్కొన్నారు. ప్యానల్ ఎంపికలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం ఉండే విధంగా చూశామని మహిళలు, ఎస్సీలు బీసీలు ఇతర వర్గాలకు పెద్దపీట వేశామని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు అర్బన్ బ్యాంకు ఓటర్లు తమ తమ ప్యానెల్ ను కచ్చితంగా గెలిపిస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. ఖాతాదారులను ఓటర్లను స్వయంగా కలిసి ఓటును అభ్యర్థించి మంచి మెజార్టీతో అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తమ ప్యానల్ లో ఉన్న వారి వ్యక్తిత్వము అనుభవము ఆలోచన తీరు అన్ని ఆలోచించి ఓటర్లు తమకు పట్టం కడతారని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. తమ ప్యానెల్ కు మంత్రులు విప్ అండగా ఉంటామని ఆశీర్వదించడం ఎంతో బలాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు పేర్కొన్నారు. కచ్చితంగా గెలిచి వస్తామని వారికి గంట పదంగా చెప్పామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాజేందర్ రావు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఈ.లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, గాదె కార్తీక్, కూసరి అనిల్ కుమార్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఉద్యోగుల సంక్షేమమే మా లక్ష్యం - పరిపాలన వ్యవహారాల్లో మా జోక్యం లేదు

**రాజన్న ఆలయ ఉద్యోగుల మధ్య విభేదాల వార్తలు అసత్యం**

**వేములవాడ దేవస్థానం ఉద్యోగుల యూనియన్ స్పష్టం**

**వేములవాడ అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల మధ్య విభేదాలు ఉన్నాయన్న వార్తలు, సోషల్ మీడియా పోస్టులు వాస్తవానికి దూరమని దేవస్థానం ఉద్యోగుల యూనియన్ శనివారం ఖండించింది. ఆలయ యూనియన్ తరఫున శనివారం విడుదల చేసిన ప్రకటనలో, ఒక ఉద్యోగిపై పరిపాలన పరంగా ఒత్తిడి తెచ్చినట్లు ప్రచారం అవుతున్న కథనాలు పూర్తిగా నిరాధారమని పేర్కొంది. సోషల్ మీడియాలో "రాజన్న ఆలయ ఉద్యోగుల మధ్య విభేదాలు" అంటూ ప్రచారం చేయడం ద్వారా యూనియన్ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందనియూనియన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యోగుల యూనియన్ ఎల్లప్పుడూ ఉద్యోగుల సంక్షేమం, చట్టబద్ధమైన హక్కుల సాధన





తెలంగాణ TNGO స్పెషల్ యూనిట్

**శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానము వేములవాడ ఉద్యోగ వర్గము**

వేములవాడ, జి॥ రాజన్న సిరిసిల్ల - (తెలంగాణ రాష్ట్రం)

అధ్యక్షులు : కూరగాయల శ్రీనివాస్ (JA) సెల్ : 9948288354

గౌరవ అధ్యక్షులు : అప్పాల క్రిష్ణ చంద్ (Retd. Lecuter) సెల్ : 9247361722

ప్రధాన కార్యదర్శి : పురాణం వంశీ మోహన్ (SA) సెల్ : 8885894643

ఉపాధ్యక్షులు : వి.వి. రాంకిషన్ రావు (A.E.), సి.హెచ్. శరత్ శర్మ (U.PA.), వి. గోపి (పరిచారక), పి. శ్రీనివాస్ (డ్రైవర్)

కోశాధికారి : గౌతమ్ (S.A.)

సహాయ కార్యదర్శులు : సి.హెచ్. పూజిత (Supdt.), ఎన్. సుశీల్ (J.A.), టి. సంతోష్ (R.A.)

ఆర్గనైజింగ్ సెక్రటరీ : బి. మహేష్ (S.A.)

ప్రచార కార్యదర్శి : ఎస్. దిలీప్ (S.A.)

గౌరవ సలహాదారులు : పి. నవీన్ (D.E.O.), బి. శ్రీనివాస్ (A.E.O.), వి. సంతోష్ (Supdt.), కె. వెంకటయ్య (T.U.P.A.)

కార్యవర్గ సభ్యులు : వి. అరుణ్ కుమార్ (Supdt.), సి.హెచ్. అశోక్ (S.A.), యం. వెంకటలక్ష్మి (S.A.), జి. శివప్రసాద్ (ముఖ్య అర్చక), ఎస్. కుమార్ (J.A.), జి. సందీప్ (తమ్మల అర్చక), ఎన్. రాజు (J.A.), ఎస్. రాకేష్ (J.A.), డి. మమత (J.A.), ఎన్. రాజు (J.A.), డి. నరేష్ (R.A.), జె. కిష్టయ్య (స్వీపర్), కె. భాగ్యమ్మ (స్వీపర్)

తేది :

**పత్రికా ప్రకటన**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ ఒక ఉద్యోగి పై పరిపాలాన పరంగా ఒత్తిడి తెచ్చిందని ఆరోపిస్తూ తెలంగాణ కేసరి, తెలంగాణ కెరటం మరియు నవ తెలంగాణ పత్రికల యందు "దేవాలయ ఉద్యోగుల మధ్య విభేదాలు" అను శీర్షికన సోషల్ మీడియాలలో ఉద్యోగుల యూనియన్ ను తప్పుదోవ పట్టించే సమాచారం ప్రచురించబడి, ప్రచారం చేయబడుతుందనే విషయం దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ దృష్టికి వచ్చింది.

ఇట్టి విషయంలో తెలియజేయునది ఏమనగా, ఈ ఆరోపణలను దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ తరపున తీవ్రంగా ఖండించనైనది. దేవస్థానం ఉద్యోగుల యూనియన్ పూర్తిగా ఉద్యోగుల సంక్షేమం మరియు ఉద్యోగులకు సంబంధించిన చట్టబద్ధమైన హక్కుల కోసం పాటు పడుతుంది తప్ప దేవస్థానం యొక్క పరిపాలనా పరమైన అధికారిక వ్యవహారాల్లో ఎటువంటి జోక్యం చేసుకోదని స్పష్టంగా పేర్కొనడమైనది. ఉద్యోగుల యూనియన్ వ్యక్తిగతమైన (లేదా) ఇతర ఉద్దేశాలతో వ్యవస్థను దుర్వినియోగపరిచే ఏ వ్యక్తిగత చర్యను ప్రోత్సహించదని ఖరాఖండిగా తెలుపనైనది,

ఎవరేని మీడియా వ్యక్తులు (లేదా) ప్రచురణలు ఉద్దేశపూర్వకంగా ఉద్యోగుల యూనియన్ పేరును తప్పుదోవ పట్టించే విధంగా ఉంటే వాటిని తీవ్రంగా పరిగణించి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొనబడునని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ కు సంబంధించిన ఏదైనా వార్తను ప్రచురించే ముందు వాస్తవాలను ధృవీకరించుకుని, అటు పిమ్మట వార్తలను ప్రచారం చేయగలరని పత్రికా విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పలువురు మీడియా మిత్రులకు మరియు మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేయడమైనది.

అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి

కోసం మాత్రమే కృషి చేస్తుందని, దేవస్థానం పరిపాలన వ్యవహారాల్లో జోక్యం చేసుకోదని వారు స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవస్థను దుర్వినియోగం చేసే చర్యలను యూనియన్ ప్రోత్సహించదని తెలిపారు. ఉద్యోగుల యూనియన్ పేరును తప్పుగా ప్రస్తావించే లేదా వాస్తవాలకు విరుద్ధంగా వార్తలను ప్రచురించే మీడియా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు తమకుఉందని హెచ్చరించారు. దేవస్థానం ఉద్యోగుల యూనియన్‌కు సంబంధించిన విషయాలను ప్రచురించే ముందు వాస్తవాలను ధృవీకరించుకోవాలని, నిర్ధారణ లేకుండా ప్రచారం చేయడం పత్రికా విలువలకు విరుద్ధమని పలువురు పాత్రికేయులకు విజ్ఞప్తి చేశారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** మండలంలోని రుక్మాపూర్, అర్నకొండ,చొప్పదండి గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను, కొలిమికుంట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు చొప్పదండి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శనివారం ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద చొప్పదండి మున్సిపాలిటీకి పలు అభివృద్ధి పనుల నిమిత్తం 15 కోట్ల రూపాయల నిధులు, కొలిమికుంట గ్రామం నుండి మల్లన్నపల్లె మల్లన్న దేవస్థానం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 3.30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి

**ఎమ్మెల్యే సత్యం**



**చొప్పదండి, అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శనివారం కొలిమికుంటలో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా కొలిమికుంట నుండి సైనిక్ స్కూల్ మీదుగా మల్లన్న పల్లె వరకు బీటీ రోడ్డుకు 3. 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేను టీపీసీసీ బీసీ సెల్ మాజీ కోఆర్డినేటర్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సత్తు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఆకుల సురేష్, పోగుల రమేష్ నాయకులు ఏగోళ్లపు రాజు గౌడ్, చొక్కల్ల లక్మన్, తోట రాజన్న, సత్తు మోహన్, తుమ్మ ప్రశాంత్,గుడాల శ్రీనివాస్, పెరుమండ్ల వెంకట్రాజం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడు నిమ్మల సత్యం గుండెపోటుతో మృతి



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 25( ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు నిమ్మల సత్తయ్య శనివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు విషయం తెలిసిన భాజపా శ్రేణులు, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పార్థివ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు పరామర్శించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ప్రకాష్ మండల అధ్యక్షులు రేపాక రామచంద్రం మరియు మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్ మరియు నంది నరేష్ బిజెపి సీనియర్ నాయకులు పిట్ల శ్రీశైలం కమ్మరి ఆంజనేయులు చందుపట్ల రాంరెడ్డి బల గౌడ్ రంగు నాగరాజు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన




**కొనరావుపేట: అక్టోబర్.25(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలంలోని కొలనూర్ (రాజన్న గొల్లపల్లి) మార్గదర్శి విద్య నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలు ప్లాస్టిక్ వాడకంపై వినూతన కార్యక్రమాన్ని చేపట్టారు . ప్రజల వద్దకు వెళ్లి మాటల ద్వారా పాటల ద్వారా నృత్యాల ద్వారా వివిధ వేషధారణలతో ప్లాస్టిక్ వాడకూడదని వాడితే దాని వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి మాట్లాడుతూ ప్రస్తుతం ప్లాస్టిక్ మన జీవితంలో ఒక ముఖ్య భాగమని ఆహార పదార్థాలు నిలువ చేయడం నుండి అనేక ఇతర అవసరాలకు ప్లాస్టిక్ను విస్తృతంగా ఉపయోగిస్తున్నారని దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని భూగర్భ జలాలు కలుషితం కావడం కాలువలు కూరుకుపోవడం జంతువులు పక్షులు ప్లాస్టిక్ ను తినడం వల్ల ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ప్లాస్టిక్ సంచులకు బదులు వస్త్ర సంచులు ఉపయోగించాలని వీలైనంతవరకు ప్లాస్టిక్ను తగ్గించి భవిష్యత్తు తరాలకు పర్యావరణాన్ని సురక్షితంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాషాయ జెండా తొలగింపు తీవ్ర వివాదానికి తెర లేపింది

## కోనరావుపేట ఎంపీడీవో కార్యాలయం ముందు బీజేపీ శ్రేణుల బైఠాయింపు




**కోనరావుపేట: అక్టోబర్.25(ప్రజా జ్యోతి):** దీపావళి పండుగ వేళ కాషాయ జెండా తొలగింపు రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామంలో దీపావళి రోజున గ్రామ కార్యదర్శి మహమ్మద్ అప్సన కాషాయ జెండాను తొలగించారనే ఆరోపణలతో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున భగ్గుమన్నారు.**ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసనః?**ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షుడు మిర్యాల కార్ బాలాజీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.?మత మనోభావాలను దెబ్బతీసే చర్యగా ఈ జెండా తొలగింపును బీజేపీ అభివర్ణించింది. పండుగ రోజున కావాలనే తమ జెండాను తొలగించి, ఉద్రిక్తత సృష్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు.**ఎంపీడీవో తాసిల్దార్కు వినతి..?**నిరసన అనంతరం, బీజేపీ నాయకులు పార్టీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో శంకర్ రెడ్డి, తాహసిల్దార్ వరలక్ష్మిలను కలిసి, తమ నిరసన కారణాలను వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ?కాషాయ జెండా తొలగింపునకు పాల్పడిన గ్రామ కార్యదర్శి మహమ్మద్ అప్సనపై వెంటనే కఠిన చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యదర్శి పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.?రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ ఉపాధ్యక్షులు చింతల పరశురాములు ఎల్ల రామిరెడ్డి చీకటి మధు పాలకుర్తి శ్రీనివాస్ తీగల జయ శ్రీ సోషల్ మీడియా మండల కన్వీనర్ జలంధర్ జింక వెంకటి రవీందర్ గౌడ్ దాసరి దేవరాజ్ బొల్లారం తిరుపతి ముష్ణం శ్రీనివాస్ దుర్గం తిరుపతి జితేందర్ రెడ్డి వికాస్ శ్రీకాంత్ మహేష్ అభిషేక్ శ్రీనివాస్ రెడ్డి సాయి కృష్ణ బుర్ర ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో 20 కి.మీ సైకిల్ ర్యాలీ



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 25,ప్రజాజ్యోతిః** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో నగరంలో 20 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీలో కరీంనగర్ రన్నర్స్, సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, డాక్టర్లు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు,శనివారం ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగిందని. అనంతరం ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుని, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసిందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసిపిలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, మాధవి, కమిషనరేట్ చెందిన ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. వీరితో పాటు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, కరీంనగర్ కమిషనరేట్ రన్నర్స్, సైక్లిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్ పాసుల, డాక్టర్ అజయ్ ఖండాల, డాక్టర్ కిరణ్, పాఠశాల విద్యార్థులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఖని 1టౌన్ లో ఓపెన్ హౌస్

## పోలీసు సేవలపై విద్యార్థులకు అవగాహన



**గోదావరిఖని , అక్టోబర్ 25(ప్రజా జ్యోతి) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శనివారం గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, పౌరులు పొందాల్సిన సేవలు, డయల్ 100,షీ టీం,సైబర్ క్రైమ్,డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు,రిసెప్షన్,స్టేషన్ రైటర్,వి హెచ్ ఎఫ్ సెట్,టెలికాన్ఫరెన్స్,ఆన్ లైన్ ఎఫ్ఐఆర్,పార్టు మ్యాప్,ఆయుధాలు భద్రపరచు రూమ్,సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్,మైనర్ డ్రైవింగ్ చేయవద్దని,మోటర్ వాహనాల చట్టాలు,వివిధ రకాల బందోబస్తులు,సమాజంలో పోలీసుల పాత్ర, కర్తవ్యాలపై విద్యార్థులకు సమాచారం అందిస్తూ నేర నివారణలో పోలీసుల పాత్రను వివరించారు.నేరస్తులను ఫింగర్ ప్రింట్ ను గుర్తించే టెక్నాలజీ,ఫ్రెండ్లీ పోలీసింగ్ పై అవగాహన కల్పించారు.ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందుంచాలని,ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలనీ,ఏదైనా సమస్యతో వచ్చే బాధితులకు కార్పొరేట్ స్థాయిలో భరోసా,నమ్మకం కలిగే విధంగా పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.బాధితుల సమస్య తెలుసుకొని వారు చెప్పిన సమస్యను తెలుసుకొని వారిని పై అధికారులను కలిపించడం త్వరితగతిన సమస్య పరిష్కారానికి చట్టపరిధిలో చూస్తామని,తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు,బంధువులకి,చుట్టుపక్కల వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని,పోలీసులు ఎప్పుడు ప్రజల రక్షణకోసమేఉన్నారనివారికీతెలుపాలనివిద్యార్థులకుసూచించారు.చదువుఒక్కటేవిద్యార్థులజీవితాలనుమారుస్తుందని,విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# హెల్త్ క్యాంప్




**కోనరావుపేట: అక్టోబర్.25(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు వ్యక్తిగత పరిశుభ్రత పై సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుమాధవ్ మండల వైద్యాధికారి ప్రిన్సిపాల్ రామ సూరత్ యాదవ్ సూపర్వైజర్ హెల్త్ అసిస్టెంట్ సవైలాల్ హాస్టల్ హెల్త్ అసిస్టెంట్ గణేష్ ఆశ కళావతి పాల్గొన్నారు.

# ముగిసిన బ్లాక్ స్థాయి మండల క్రీడ పోటీలు



**ధర్మారం,అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్):**కేంద్ర యూత్, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ మై భారత్,యువ తరంగ్ యూత్ ఆధ్వర్యంలో ధర్మారం మండలం నంది మేడారం బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్ రావు,మండల వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజుకుమార్,యువ తరంగ్ యూత్ అధ్యక్షుడు బండవరం సుమన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.వాలీబాల్ లో కమ్మరిఖాన్ పేట,కబడ్డిలో బంజేరుపల్లి జట్లు విజేతలు గా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజర్ రేషవేణి మహేష్,యువ తరంగ్ యూత్ ప్రతినిధులు బొమ్మగాని సతీష్,జుర్రు సతీష్,గుమ్ముల సతీష్ పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో రక్తదాన శిబిరం




**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 25,ప్రజాజ్యోతి:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల (పీటీసీ)లో శనివారం "గివ్ బ్లడ్ సేవ్ లైఫ్" నినాదంతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి త్యాగాల వలనే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొన్నారు. పీటీసీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల అధికారులను సీపీ అభినందించారు.కళాశాల ప్రిన్సిపల్, అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా సేకరించిన మొత్తం 80 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ బి. మోహన్, జి. విజయపాల్ రెడ్డి, సి.హెచ్. మల్లికార్జున్, బి గంగాధర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, రమేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గు గనులపై అధికారుల వేధింపులు

### నిమ్మకు నీరెత్తినట్లు గా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు

### టీబీజీకేఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి

**గోదావరిఖని , అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** సింగరేణి బొగ్గు గనులలో అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అధికారుల వైఖరితో కార్మికునికి రక్షణ కరువైందని,ప్రశ్నించాల్సిన గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు చోద్యం చూస్తున్నాయని మండిపడ్డారు.కార్మికులు ఇబ్బందులు పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అర్జీవన్ 11ఇంక్లైన్ లో గాలి సరిగా ఆడకుండా కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.కార్మికులపై అధికారుల అజమాయిషి పెరిగిందని,గనిలో కార్మికులపై ఇన్ఫార్మర్ వ్యవస్థ పెరిగిందని,తమకు నచ్చిన వ్యక్తులకు ట్రాన్స్ ఫర్ లు,ప్రమోషన్స్ ఇస్తూ అర్హత ఉన్నవారిని పక్కకు పెడుతున్నారని ఆక్షేపించారు.కార్మికులకు పుట్టినిల్లుగా ఉన్న 11ఇంక్లైన్ఇప్పుడు కార్మికులకు కష్టాల గనిగా మారిందన్నారు.అధికారులు తీరు మార్చుకోకపోతే కార్మికులు ఎదురు తిరుగుతారని రాజిరెడ్డి హెచ్చరించారు.తమ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు నూనె కొమురయ్య,మాదాసు రామ్మూర్తి,పర్లపల్లి రవి,చెల్పూరి సతీష్,పోలాడి శ్రీనివాస్ రావు,చల్లా రవీందర్ రెడ్డి,వాసర్ల జోసఫ్,సురేందర్ పాల్గొన్నారు.





# రుక్మాపూర్ జెడ్‌పిహెచ్‌ఎస్‌కు సైన్స్ మెటీరియల్ అందజేత




**చొప్పదండి, అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలకు 15 వేల విలువగల సైన్స్ మెటీరియల్ రుక్మాపూర్ గ్రామస్తులు,పూర్వ విద్యార్థి ముద్దసాని రాజేందర్( సాఫ్ట్వేర్)పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావుకు శనివారం అందజేశారు. అనంతరం ముద్దసాని రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తాను మొదటి నుండి మొదటి ర్యాంకు సాధిస్తూ ఉచిత విద్యను పొందానని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. తను అందజేసిన సైన్స్ మెటీరియల్ సద్వినియోగపరచుకోవాలని భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కొరకు ఇంకా కృషి చేస్తానని ఆర్థిక సహాయం అందజేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది రాజేందర్ ను శాలువాతోసన్మానించారు.పలువురుఉపాధ్యాయులుఅభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పసునూరి శ్రీధర్, గట్టు శ్రీవాణి ,సముద్రాల అంజయ్య, సంగనభట్ల సురేందర్, మాధవరపు శారద , బండపల్లి మల్లికార్జున్, సుంకే ఉమాదేవి ,జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, సిఆర్పి మామిడాల సురేందర్, సోషల్ వర్కర్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోనరావుపేట మున్నూరు కాపు మండల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కొనరావుపేట: అక్టోబర్.25(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండల మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిమని కోనరావుపేట మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కచ్చకాయల బాలరాజు తెలిపారు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డా: కొండ దేవయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్నూరు కాపులు 18 శాతం ఉండగా అధికారులు చేసిన నిర్లక్ష్యం వలన సర్వేలో 13% ఉన్నట్లుగా తేల్చారని అందుకు రాష్ట్రంలోనే అన్ని గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు అన్ని కులాల కంటే ఎక్కువ జనాభా కలిగిన కులం మన మున్నూరు కాపులే నని సభ్యత్వ నమోదులో మన కుల సభ్యులు పాల్గొని కుల బలం నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు అలాగే కోనరావుపేట మండలానికి పల్లం సత్తయ్య ఇచ్చినటువంటి భూమి వాదంలో ఉన్నందున ఎవరితో ఇబ్బందులు లేకుండా అట్టి మండల సంఘ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి బండి సంజయ్ ద్వారా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ద్వారా 20 లక్షల నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు అలాగే మల్కపేట సంఘ భవనానికి కూడా నిధులు మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు అలాగే కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మాట్లాడుతూ కొనరావుపేట మున్నూరు కాపు మండల సంఘ భవనానికి నా వంతు కృషి చేస్తూ కుల సంఘానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమరయ్య మున్నూరు కాపు యూత్ అధ్యక్షులు మారం కుమార్ నామాల పోశెట్టి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేల్పుల తిరుపతి, కోనరావుపేట మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు దండు విష్ణు. ప్రధాన కార్యదర్శి తోట మల్లేశం కోనరావుపేట మున్నూరు కాపు కోశాధికారి ఉప్పుల గంగయ్య. జిల్లా కమిటీ మెంబర్ కాసర్ల దేవేందర్, విద్యావంతుల వేదిక కార్యదర్శి వేల్పుల మహిపాల్ మరియు అన్ని గ్రామాల మున్నూరు కాపు అధ్యక్షులు ఈ వేల్పుల రాజయ్య. సాసాల గంగరాజు. సైన్ల నాగరాజు. మంతెన శ్రీనివాస్. వంగాల నారాయణ.మంద గంగాధర్. కొండాపురం మల్లన్న. బాధ వేణి కనకయ్య. సుంకరి రాజిరెడ్డి పటేల్, అరె మహేందర్,జంగిటి బుగ్గయ్య.నాగరాజు, వెంకన్న, పర్శరాములు, సింగరయ్య, వెంకటేష్, దేవయ్య, ఆనందం, ఐలయ్య, చెంద్రయ్య కుల సభ్యులు పాల్గొన్నారు.

# ఖని యూట్యూబర్ కు అంతర్జాతీయ గుర్తింపు

### -హఫీజ్ కు యూఏఈ గోల్డెన్ కార్డు వీసా జారీ



**గోదావరిఖని , అక్టోబర్ 25(ప్రజా జ్యోతి) :** గోదావరిఖనికి చెందిన యూట్యూబర్ హఫీజ్ కు అంతర్జాతీయ గుర్తింపు లభించింది.యూట్యూబ్ వీడియోల ద్వారా విదేశాల దృష్టిని ఆకర్షిస్తున్న హఫీజ్ యూఏఈ అరుదైన అవకాశం కల్పించింది.హఫీజ్ ప్రతిభను గుర్తించిన ఆదేశం గోల్డెన్ కార్డు వీసా జారీ చేసినట్లు చేసినట్లు హఫీజ్ తెలిపారు.శనివారం గోదావరిఖని ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో హఫీజ్ మాట్లాడారు.2011లో యూట్యూబ్ చానల్ ప్రారంభించి నిరంతర కంటెంట్‌తో వీడియోలు అప్‌లోడ్ చేస్తున్నానని,2017లో అమరావతిలో జరిగిన సోషల్ మీడియా బెస్ట్ కంటెంట్ అవార్డు అందుకున్నట్లు చెప్పారు.ఇప్పుడు తన వీడియోలు విదేశాల్లో ప్రాచుర్యం పొందడంతో యూఏఈ గోల్డెన్ కార్డు జారీ చేసిందన్నారు.ఈ కార్డు ద్వారా తాను,తన కుటుంబ సభ్యులు పదేళ్ల పాటు వీసా అవసరం లేకుండానే యూఏఈలో ఉండే అవకాశం ఉందని,ఇప్పటి వరకు ఈ గుర్తింపు సినీ తారలకు మాత్రమే లభించిందని,యూట్యూబ్ కంటెంట్ క్రియేటర్‌గా తొలిసారిగా తనకే రావడం ఆనందంగా ఉందని చెప్పారు.అనంతరం సదాశయ ఫౌండేషన్ సభ్యులు హఫీజ్‌ను ఘనంగా సన్మానించారు.విలేకరుల ఈ సమావేశంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రావణ్ కుమార్,కె.లింగమూర్తి,సానా రామకృష్ణారెడ్డి,నూకరమేష్,మారెల్లిరాజిరెడ్డి,చంద్రమౌళి,శంకర్, చంద్రశేఖర్,సమ్మయ్య,రాజయ్య,నరేష్,మధు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు

**మిగిలి ఉన్న సీట్ల భర్తీ దరఖాస్తుల ఆహ్వానం**

**ముస్తాబాద్: అక్టోబర్ 25( ప్రజా జ్యోతి ) :**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి కలెక్టరు ఆదేశాలతో ముస్తాబాద్ లలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ జే.జే తెరిస్సా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీ సెట్ పరీక్షలో ఉత్తీర్ణనత పొందిన విద్యార్థులకు మొదటి ప్రాదాన్యత ఉంటుంది అన్నారు. టిజీ సెట్ పరీక్షా రాయని విద్యార్థులకు డ్రా పద్ధతి లో సేట్లు కేటాయించ బడతాయి అన్నారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులను ఈ నెల 29.10.2025 మద్యానం 3.00 గంటల లోపు చిన్నబోనాల గురుకుల పాఠశాల లో లేదా తమకు దగరలో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాల లోని ప్రిన్సిపాలకు అందించాలనీ, సాంఘిక తేది : 30.10.2025 ఉదయం 10.00 గంటలకు చిన్నబోనాల లోని గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ / డ్రా నిర్వహించబడతాయీ అన్నారు. విద్యార్థుల యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్ లు కులం, ఆదాయం,డేట్ అఫ్ బర్త్, ఆదార్ హాల్ టికెట్ జిరాక్స్ సేట్లతో హాజరుకావాలని కోరారు.

## నిర్లక్ష్య వహించే ట్రావెల్స్ ను మూసివేయాలి

**బిఆర్ఎస్ మహిళ నాయకురాలు కుర్రసావిత్రి**

**ముస్తాబాద్: అక్టోబర్ 25( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి. మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కర్నూలు లో ఘోర అగ్నిప్రమాదం జరిగిన సందర్భంగా విచారం వ్యక్తం పరిచారు, 25 మందికిపైగా మృతి సందర్భంగా వారికి భగవంతుని కోరుకుంటూ ఆత్మ శాంతించాలని కోరారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రధాన రహదారిపై



పూర్తిగా మంటల్లో దగ్ధమైన బెంగుళూరు నుండి హైదరాబాద్ వస్తున్న కావేరీ ట్రావెల్స్ బస్సు(%ణణ 01 ాచీ% 9190)బస్సు ప్రమాదానికి గురైందని తెలిపారు.. ఇటువంటి టూరు ట్రావెల్స్ లను సరైన ఫిట్నెస్ లేకుండా రోడ్డుపైకి రాకుండాదని నిర్లక్ష్యంగా వహించే డ్రైవర్లను కఠినంగా శిక్షించాలని.. నియమా నిబంధనలు పాటించని ట్రావెల్స్ ను మూసివేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

## రాజన్న క్షేత్రంలో సామూహిక కార్తీక దీపోత్సవం

**వేములవాడ, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి):**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నవంబర్ 20వ తేదీ వరకు సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. రాజన్న దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.



# మహిళలు రాజకీయంగా రాణించాలి

- **రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరుకాపు మహిళలు ప్రాతినిధ్యం వహించాలి**
- **మున్నూరు కాపు సంఘం గర్జన సభకు సన్నాహాలు ప్రారంభం**
- **వేములవాడలో రాష్ట్ర, జిల్లా మహిళా కమిటీల నియామకం**
- **మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు : కొండ దేవయ్య పటేల్**

**వేములవాడ,అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):**
త్వరలో మున్నూరు కాపు పటేల్ సంఘం భారీ స్థాయిలో 'గర్జన సభ' నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ శనివారం వెల్లడించారు. వేములవాడలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన రాష్ట్ర, జిల్లా, పట్టణ మహిళా కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా ద్వారక శ్రీదేవి,రాష్ట్ర సెక్రటరీగా ముప్పిడి సునంద,జిల్లా గౌరవాధ్యక్షురాలిగా రామతీర్థపు మాధవి, జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా నామాల ఉమ,జిల్లా అధ్యక్షురాలిగా కల్లూరి చందన,ఉపాధ్యక్షురాలిగా కొండ పావని నియమితులయ్యారు. అలాగే పట్టణ గౌరవాధ్యక్షురాలిగా సగ్గు పద్మ, పట్టణ అధ్యక్షురాలిగా రామతీర్థపు రమ, ఉపాధ్యక్షురాలిగా గోలి రమల బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధికార ప్రతినిధిగా ముప్పిడి శ్రీనివాస్ను నియమించారు. ఈ నేపథ్యంలో కొండ దేవయ్య ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవయ్య పటేల్ మాట్లాడుతూ



"మహిళలు రాజకీయంగా ముందుకు రావాలి. 33 శాతం మహిళా రిజర్వేషన్ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపు మహిళలు నాయకత్వం వహించాలి," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇప్పపూల అజయ్, జిల్లా యూత్ అధ్యక్షుడు మారం కుమార్, గౌరవాధ్యక్షుడు నామాల పోశెట్టి, వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమరయ్య, మహిళా ప్రతినిధులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకా తప్పనిసరిగా ఇప్పించాలి

**జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయ భాస్కర్**

**మంథని, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):**
ప్రతి పాడి రైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి టీకా తప్పనిసరిగా ఇప్పించాలని జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ విజయభాస్కర్ తెలిపారు. మంథని మండలంలో పాడి పశు వులలో వ్యాధులు ప్రభలుతున్న దృష్ట్యా 15 రోజుల పాటు జరుగనున్న 7వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో భాగంగా శనివారం కన్నాల గ్రామం లో దాదాపు 69 గోజాతి, 95 గేదేజాతి పశువులకుపశువైద్య సిబ్బంధి ఆధ్వర్యంలో టీకాలు వేసినట్లు మంథని మండల పశు వైద్య అధికారి డాక్టర్ టీ.రవి తెలిపారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయ భాస్కర్, మంథని మండల అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్‌ఛార్జ్ సీనియర్ డాక్టర్ శ్రీదేవి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ 6 నెలలు మాత్రమే వ్యాధి నిరోధక పనిచేస్తుందని టీకా ను 6 నేలలు దాటిన అన్ని గోజాతి (ఆవులు, ఎద్దులు), గేదే జాతి (పెయ్యలు, గేదెలు, దున్నలు) పశువులలో గాలికుంటు టీకా తప్పనిసరిగా ఇప్పించాలని కోరారు. లేనిచో పాడి పశువుల్లో జ్వరం సోకి



నీరసించి, నోట్లో పొక్కులు ఏర్పడి, కాలి గిట్టెల నందు పుండ్లు ఏర్పడి నోప్పితో బాధపడతాయన్నారు. దీంతో పాల దిగుబడి తగ్గి రైతులకు ఆర్దిక నష్టం వాటిల్లడమే కాకుండా సరిగా మేయలేక కొన్ని సార్లు మృత్యువు వాత పడతాయని పాడి రైతులు తప్పనిసరిగా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ పశువైద్య సిబ్బంది హన్మండ్లు విఎల్ఓ అజయ్, శ్రీనివాస్, వ్యాక్సినేటర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కొనరావుపేట: అక్టోబర్.25(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలం పల్లిమక్త రామన్నపేట కొలనూరు ధర్మారం మల్కాపేట మర్తన్ పేట్ నాగారం గ్రామాలలో ఐకెపి మరియు ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 బి గ్రేడ్ ధాన్యానికి 2369 మద్దతు ధర ప్రజా పాలన ప్రభుత్వంలో కల్పిస్తున్నామని తెలిపారు అలాగే సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని తెలిపారు రైతులు అధికారుల సూచన మేరకు 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరలక్ష్మి ఏపిఎం సరస్వతి ప్రత్యేక అధికారి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్ పాక్స్ చైర్మన్ బండ నరసయ్య ఏ ఈ ఓ కార్యదర్శి నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్ గణేష్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# డాక్టర్ వాసవిని పరశురాములకు "జాతీయ వాగ్దేవి "పురస్కారం

**తెలంగాణ వివేక రచయితల సంఘం జిల్లా కార్యదర్శి దుంపల రమేష్ తెలిపారు**



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 25( ప్రజా జ్యోతి ):** తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలపై కృషి చేస్తూ ముఖ్యంగా బాల సాహిత్య రంగంలో పరిశోధనలు నిర్వహించినందుకు డాక్టర్ వాసర వేణి పరుశరాములకు జాతీయం వాగ్దేవి పురస్కారము లభించినది .ఈ విషయాన్ని తెలంగాణ వివేక రచయితల సంఘం జిల్లా కార్యదర్శి దుంపెన రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ డాక్టర్ వాసరవేణి పరుశరాములు తెలుగు సాహిత్యంలో ఎనలేని సేవలందించారు ,ఆయన రచనలు చిక్కుక్కు రైలు, చల్ చల్ గుర్రం, చిర్రగోని, చెట్టేరిక ,నారు మడి, మట్టిలో మాణిక్యం ,చైతన్య మూర్తి ,బతుకమ్మ ,గొర్రెపిల్ల ,బాల శతకం, నాన్న చెప్పిన కథలు ,జానపద పాటలు తంగేడు చెట్టు, శతాబ్ద బాలసాహిత్యం ఒక పరిశీలన తెలంగాణ వ్యవహారిక పదాలు.ఆకు అలము, కర్రెద్దు ,తెలంగాణ గేయ కవి, ఓ స్వార్థ రాజకీయ నాయకుల్లారా, మూఢనమ్మకాలు మొదలగునవి 20కి పైగా పుస్తకాలను రచన చేశారని పేర్కొన్నారు. బాల సాహిత్యంలో చేసిన విశిష్ట పరిశోధనలకు గుర్తింపుగా ఆయనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ పట్టా అందించినదం తెలిపారు .ఆయన రచనలు అనేక భాషల్లో అనువదింపబడ్డాయని, ప్రస్తుతము ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకునిగా విద్యార్థులకు సేవ అందిస్తున్నారని వివరించారు .ఇప్పటివరకు ఆయన 500 కు పైగా వ్యాసాలు పద్యాలు వివిధ పత్రికల్లో వివిధ రూపంలో ప్రచురించబడ్డాయి. సాహిత్యంలో కృషికి గుర్తింపుగా తెలుగు జాతీయ సార్వత్రిక పరిషత్తు ఆధ్వర్యంలో ఈ జాతీయ వాగ్దేవి పురస్కారంను అక్టోబర్ 26 ఆదివారం నాడు హైదరాబాదులో అందజేయనున్నట్లు అధ్యక్షులు కేశరాజు ప్రసాద్ ప్రకటించినట్లు రమేష్ తెలిపారు. డాక్టర్ వాసవిని పరశురాములు జాతీయస్థాయిలో ఎంపిక కావడం పట్ల తెలంగాణ వివేక రచయితల సంఘం హర్షం వ్యక్తం చేసింది. చిన్నతనంలో కార్మిక ,కర్షక కుటుంబంలో పుట్టి బాల కార్మికుడిగా ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని ఆయన పట్టుదలతో విద్యను అభ్యసించి తనదైన శైలిలో సాహిత్య లోకంలోకి గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. ఆయన స్వగ్రామం ఎల్లారెడ్డిపేట మండలం సింగారం తో పాటు తల్లి పుట్టిన ఊరు రాచర్ల బొప్పాపూర్ లో ఆయన విద్యాభ్యాసానికి సాక్ష్యమని విద్యాభ్యాసానికి సాక్ష్యమని రమేష్ వివరించారు. డాక్టర్ వాసవి పరశురాములు జాతీయస్థాయిలో ఎంపిక కావడం పట్ల తెలంగాణ వివేక రచయితల సంఘం వర్షం వ్యక్తం చేసింది.

# బెదిరింపులకు పాల్పడిన ఇద్దరి రిమాండ్

**-వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**



**వేములవాడ,అక్టోబర్25,(ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మీడియా ముసుగులో బెదిరింపులకు పాల్పడిన ఇద్దరు రిపోర్టర్లపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ మొదట అరెస్టయిన ఒకరిని గతంలో రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న మరో వ్యక్తిని కూడా పట్టుకుని నేడు రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. అగ్రహారం గ్రామానికి చెందిన బొమ్మెల మహిపాల్ అనే ఒగ్గు కళాకారుడు గంగాదేవి, సపుదాలమ్మ పూజలు చేస్తూ మూలికల వైద్యం ద్వారా జీవనోపాధి పొందుతున్నారని, వేములవాడకు చెందిన తొగరి కరుణాకర్ అనే జర్నలిస్ట్ అక్టోబర్ 11న మహిపాల్‌కు ఫోన్ చేసి వేములవాడకు రాకపోతే నీపై సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేస్తా" అంటూ బెదిరించడం జరిగిందని పేర్కొన్నారు. భయంతో వేములవాడకు వచ్చిన మహిపాల్‌ను కలిసిన కరుణాకర్, "నీ గురించి, నీ కుటుంబం గురించి మా పేపర్‌లో రాస్తా" అంటూ మళ్లీ బెదిరించాడని, తర్వాత రోజు కరుణాకర్ ఫోన్ చేసి, ఒక వ్యక్తిని నువ్వు మోసం చేశావని, మా దగ్గర ఫిర్యాదు వచ్చిందని, ఆ వార్తను రాయకుండా ఉండాలంటే నాకు, అలాగే నా పేపర్‌లో క్రైమ్ రిపోర్టర్‌గా ఉన్న నిమ్మశెట్టి రాజుకి 30,000 ఇవ్వాలని కరుణాకర్ డిమాండ్ చేశాడని తెలిపారు.భయంతో మహిపాల్ 14వ తేదీ సాయంత్రం 6:46 గంటలకు ఫోన్‌పే ద్వారా 10,000 చెల్లించాడని, అయినప్పటికీ, మిగిలిన 20,000 ఇవ్వాలని ఇద్దరూ మళ్లీ ఒత్తిడి చేశారన్నారు.దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వేములవాడ పట్టణ పోలీసులు కరుణాకర్, నిమ్మశెట్టి రాజుపై కేసు నమోదు చేయడం జరిగినదని తెలిపారు.తొగరి కరుణాకర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న నిమ్మశెట్టి రాజును కూడా పట్టుకుని శనివారం రిమాండ్‌కు పంపించడం జరిగిందని తెలిపారు. మీడియా ముసుగులో బెదిరింపులు, దోపిడీలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి బాధితులు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# చిగురుమామిడిలో ప్రమాదవశత్తు ఇద్దరికీ విద్యుత్ షాక్

**-ఒకరికి తీవ్ర గాయాలు,మరొకరికి స్వల్ప గాయాలు -ఇద్దరికీ త్రుటిలో తప్పిన ప్రాణాపాయం**

**-108లో కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు**

**చిగురుమామిడి అక్టోబర్25 (ప్రజా జ్యోతి):** పశువులకు గడ్డి కట్టలు తీసుకువచ్చేందుకు వెళ్తున్న ఇద్దరికీ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలైన సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన మురికి హరీష్ అనే రైతు తన పాడి పశువులకు గడ్డి కట్టలు తీసుకువచ్చేందుకు ట్రాక్టర్ తీసుకొని గ్రామ శివారులోకి వెళ్తుండగా గత కొంతకాలంగా విద్యుత్ సరఫరా నిలిపివేసి నిర్లక్ష్యంగా ఉన్న 11కెవి విద్యుత్ వైర్లు గడ్డి కట్టలు తీసుకు వెళ్లకుండా అడ్డ తగులుతుందేమోనని హరీష్ అట్టివైరును కట్ చేశాడు.కట్ చేసిన వైర్ కాస్త జంప్ అయి 11కెవి విద్యుత్ వైర్లపై పడడంతో ఇద్దరికీ విద్యుత్ ప్రసరించింది.అక్కడే ఉన్న ట్రాక్టర్ డ్రైవర్ బెజ్జంకి వెంకటి వెంటనే కట్టెలతో విద్యుత్ షాక్ తగిలిన ఇద్దరినీ ప్రాణాపాయ నుంచి తప్పించారు.విద్యుత్ షాక్ హరీష్ కు బలంగా





తగలడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతనిని,స్వల్ప గాయాలైన మల్లం కుమార్ స్వామిని 108లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికిగల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎన్ఎస్ఎస్ ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపు



**గోదావరిఖని , అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** ఎన్ఎస్ఎస్ ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవచ్చునని పలువురు వ్యక్తులు అన్నారు.శనివారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యూనివర్సిటీ పీ జీ కళాశాల ప్రిన్సిపల్ డా. మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు.ప్రతి విద్యార్థి తన కళాశాల జీవితాన్ని జీవితాంతం గుర్తు చేసుకునే విధంగా కొనసాగించాలని,ప్రతి విద్యార్థి తనకంటూ ఒక విశిష్టమైన అభిరుచిని పెంపొందించుకోవాలని సూచించారు.ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థి తన వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని కోరారు.ప్రతి వాలంటీర్ కు వ్యక్తిత్వం,క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు.సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలన్నారు.విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గట్టి పునాది వేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.కళాశాలలో ఉన్న ఎన్ఎస్ఎస్,ఎన్ సి సి,లైబ్రరీ,గేమ్స్ అండ్ స్పోర్ట్స్,కల్చరల్ అండ్ లిటరరీ తదితర కో కరిక్యులర్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎం ఎస్ ఎస్ వాలంటీర్లు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్,స్పెషల్ క్యాంప్ వంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాల్లో పాల్గొని అవకాశాలను అంది పుచ్చుకోవడం ఎంతో అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా వాలంటీర్ల డాన్స్,స్కిట్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓఝా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ పెద్దపల్లి జిల్లా నోడల్ ఆఫీసర్ డా.ప్రసాద్ బాబు,బాలికల జూనియర్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ శంకర్ పటేల్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.డి.కిరణ్మయి ఏ.సాంబశివ రావు,డా.ఎం నరేష్,డా. జీ.సుబ్బారావు,డా.పి.శంకరయ్య,లెఫ్టినెంట్‌బి.తిరుపతి,డా.శారద,డా.రావ ుకృష్ణ,డా.అజయ్ కుమార్,ఆంజనేయులు,కిరణ్ కుమార్,సతీష్ కుమార్,శ్రీదేవి,సమత,స్రవంతి,ఉషారా,శ్రీలత,జలజ పాల్గొన్నారు.

# ఆటవిక రజాకర్ రాజ్యానికి కాంగ్రెస్ సర్కారు అండ

**-రాష్ట్రంలో గోవధ నిషేధచట్టాన్ని అమలుచేయాలి**

**-గోహంతకుడు ఇబ్రహీం దిష్టిబొమ్మ దగ్ధం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), అక్టోబర్25:** గోరక్షకుడు సోనూసింగుపై ముష్కర ఎంఐఎం నాయకుడు తుపాకీతో కాల్పులు జరపడం రాష్ట్రంలో ఆటవిక పరిపాలన సాగుతుందనడానికి నిదర్శనమని విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ నాయకులు విమర్శించారు. రాష్ట్రశాఖ పిలుపుమేరకు శనివారం జెండా చౌరస్తావద్ద గోహంతకుడు ఇబ్రహీం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం విహెచ్పి జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం, బజరంగదళ్ నగర సంయోజక్ మణిదీప్, మాతృశక్తి జిల్లా సంయోజిక తారాభాయ్ మాట్లాడుతూ, గోహత్యానిషేధ చట్టాన్ని అమలుచేయవలసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి, గోహంతకులకు కొమ్ముకాస్తున్నదని ఆరోపించారు. నిందితులను కఠినంగా శిక్షించవలసిన పోలీసులు ప్రమాదకర పరిస్థితిలో అత్యవసర చికిత్స పొందుతున్న సోనూసింగుపై అబద్ధపు ఆరోపణలు చేసి, కేసును తప్పుదోవ పట్టించేవిధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి దుండగులకు కఠినశిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రౌడీషీటర్ల వద్ద అక్రమంగా ఉన్న ఆయుధాలను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని అన్నారు. నిరసనలో బజరంగదళ్ జిల్లా సహసంయోజక్ భూతగడ్డ రాజ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సహకార్యదర్శి మురళి, సత్సంగ్ ప్రముఖ బొమ్మకంటి రవి, నవీన్, చందు, రాకేష్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలను పరామర్శించిన చల్మెడ

**కోనరావుపేట: అక్టోబర్.25(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం కనగర్తి గ్రామం వంగపల్లి దేవయ్య తల్లి వంగపల్లి లక్ష్మీనరసవ్వ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, సుద్దల గ్రామానికి చెందిన దొబ్బల కాంతయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, అలాగే సుంకరి రమేష్ తల్లి ఇటీవల మరణించగా, అంగన్వాడి ఆయమ్మ దొబ్బల మరియమ్మ ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించగా ధర్మారం గ్రామానికి చెందిన పొన్నం భూమయ్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. అతని వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో ఛైర్మన్ రామ్మోహన్ రావు మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ భూమి రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు వంశీకృష్ణ, గోపు పర్శరాములు, గోపాల్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ మహేష్, మాసం సుమన్, నాగరాజు, శివతేజ, బాబు,ప్రశాంత్ అంజయ్య, రవి, రాకేష్, అజయ్, అన్వేష్, మహేష్, దావీద్, దిలీప్, తిరుపతి, రామచంద్రం తదితరులు ఉన్నారు.



## దివ్యాంగులకు పెట్రోల్ బంక్ అభినందనీయం

**ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి ):** జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో దివ్యాంగులకు ఉపాధికల్పించేందుకు పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడంఅభినందనీయమని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ కొనియాడారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇన్చార్జి కలెక్టర్ ను పలువురు దివ్యాంగులు శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. తమకు జిల్లా అధికార యంత్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులో ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పెట్రోల్ బంక్ ఎక్కడ ఉందని? ఎంత మందికి ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు.



## రాత్రికి రాత్రి వెలసిన చెట్లు

**యథేచ్ఛగా ప్రభుత్వ భూమి కబ్జా,మండేపల్లిలో ఐదెకరాలపై కన్ను**

**గ్రామస్తుల నిరసనతో వెలుగులోకి**

**తంగళ్లపల్లి అక్టోబర్ 25:(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అక్రమార్కులు ప్రయత్నిస్తున్నారు.. చాప కింద నీరులా భూమిని ఆక్రమించు కునేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ఓ సర్వే నంబర్ లో గత కొన్ని నెలలుగా భూ కబ్జాదారుడు రాత్రి పూట దున్నడం, భూమిలో రాత్రికి రాత్రి చెట్లను ఏర్పాటు చేసిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామస్తులు శనివారం రెవిన్యూ అధికారుల దృష్టికి తేవడంతో కబ్జా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల ఫిర్యాదుతో స్పందించిన ఆర్ఐ దినేష్, జిపిఓ వేణు రెవెన్యూ సిబ్బంది ప్రభుత్వ భూమిలో ఉన్న చెట్లను పరిశీలించారు. గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం భూమి రెవెన్యూకి చెందాలని, లేకుంటే గ్రామ అభివృద్ధి కోసం వినియోగించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. **కబ్జా కోసమే చెట్లు పెంచుతున్నారు:** ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భూమికి సంబంధించిన పత్రాలు ఉంటే రాత్రి పూట దున్నడం, ఇలా రాత్రికి రాత్రి చెట్లు పెట్టడం ఏంటని మండిపడ్డారు. ఇప్పటికే గ్రామంలోని 377 సర్వే నంబర్ లో 360 ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, మిగిలిన భూమి ఇలాంటి భూ కబ్జాదారుల చేతిలోకి వెళుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పశువులు, మేకలు మేయడానికి ఉపయోగపడుతుందని భావించామని, ఇప్పుడు ఇలా కబ్జాకు గురయ్యే పరిస్థితులు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. గ్రామ భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని క్రీడా ప్రాంగణానికి అందజేయాలని గ్రామస్తులు రెవెన్యూ అధికారులను కోరారు.



## నవంబర్ 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి) , అక్టోబర్ -25:** నవంబర్ 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ తెలంగాణ పరీక్షల విభాగం డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పదవ తరగతి, ఒకేషనల్, ఓ ఎస్సిస్సి మార్చి-2026 పరీక్షలు రాసే విద్యార్థులు ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 13 లోగా ఫీజు చెల్లించాలని తెలిపారు. రూ.50=00 ఫైన్ తో నవంబర్-29 వరకు, రూ.200=00 ఫైన్ తో డిసెంబర్-11 వరకు, రూ.500=00 లేట్ ఫీజుతో డిసెంబర్-29 వరకు ఫీజు చెల్లించవచ్చని , పరీక్ష ఫీజు, దరఖాస్తుల వివరాలు సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయులు వద్ద లభిస్తాయని తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125=00, ఫెయిల్ అయిన విద్యార్థులు 3 సబ్జెక్టుల వరకు రూ.110=00, 3 కన్నా ఎక్కువ సబ్జెక్టులు రాసేవారు రూ.125=00 ఫీజుగా చెల్లించాలని, మిగతా వివరాలకు వెబ్ సైట్ సందర్శించాలని, నోటిఫికేషన్ లో సూచించిన ఫీజు కాకుండా అదనంగా ఫీజులు విద్యార్థుల నుండి వసూలు చేయరాదని, అలా వసూలు చేసిన పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ ఆధికారి,డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## నవంబర్ 2 న శ్రీ చైతన్యలో స్కాలర్షిప్ టెస్ట్

**- పేద విద్యార్థులకు ఫీజు రాయితీ తో కూడిన కార్పోరేట్ స్థాయి విద్య.**

**- శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత యం. రమేశ్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** నవంబర్ 2 న పదోతరగతి విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యా సంస్థ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్ పరీక్ష నిర్వహించబడుతుందని చైతన్య విద్యాసంస్థల అధినేత యం. రమేశ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ ఆధారంగా ఫీజు రాయితీ, బహుమతులు. మొదటి బహుమతి లాప్టాప్, 2 నుండి 10వ ర్యాంకు వారికి టాబ్స్ బహుమతులు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్థిక స్తోమత సరిగా లేని పేద విద్యార్థులకు ఐఐటి-జేఈఈ మెయిన్స్, నీట్ ఎప్సెట్ శిక్షణ తో పాటు ఇంటర విద్యను కార్పోరేట్ స్థాయిలో అందించాలని మంచి ఉద్దేశ్యంతో తమ విద్యాసంస్థ ద్వారా స్కాలర్ షిప్ టెస్ట్ ను నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ మార్కుల ఆధారంగా 100% వరకు ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఆయా పాఠశాలల యాజమాన్యాన్ని కూడా సన్మానించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి లాప్టాప్, 2 నుండి 10వ ర్యాంకు వరకు బహుమతులు టాబ్స్, రివార్డులు అందజేస్తామని అన్నారు. ఈ స్కాలర్ షిప్ టెస్ట్ ను ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అసక్తి గల విద్యార్థులు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి గాని 9 లింక్ ద్వారా 98485 87584, 99123 49038, 9000993705, 98490 72929 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అనంతరం స్కాలర్ షిప్ కరపత్రులను (బ్రోచర్) అవిష్కరించారు. పరీక్ష కోసం రిజిస్ట్రేషన్ చేసుకొని పరీక్ష రాసే విద్యార్థుల కోసం లక్కీ డ్రా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో మొదటి బహుమతిగా ఎల్ఎడి టీవి, రెండో బహుమతిగా సైకిల్, ముడో బహుమతిగా మోబైల్ ఫోన్ ను ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.). ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి , జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఎజియమ్ శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.




## ఎస్ఐఆర్ జాబితా పకడ్బందిగా సిద్ధం చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**- స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ**

**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**






**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్-25: (ప్రజా జ్యోతి ):** ఎస్.ఐ.ఆర్ ఓటర్ జాబితా పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)పై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. ఎస్.ఐ.ఆర్ జాబితా రూప కల్పన అధికారికంగా ప్రారంభం కాగానే అవసరమైన మేర ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లకు పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చోప్పున బి.ఎల్.ఓ దగ్గర అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు ప్రకారం ఎస్.ఐ.ఆర్ పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, తహసీల్దార్లు మహేష్ కుమార్, విజయ ప్రకాశ్ రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు రాజ్యాంగ హక్కులు కల్పించాలి

**ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక జాతీయ కమిటీ చైర్మన్ జే బి రాజు, వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ , రాష్ట్ర కన్వీనర్ దుర్గం నగేష్**

**గాజులరామారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 25:** ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు ఎస్టీలతో సమానంగా రాజ్యాంగ హక్కులు కల్పించాలని ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక జాతీయ కమిటీ చైర్మన్ జే బి రాజు, వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, రాష్ట్ర కన్వీనర్ దుర్గం నగేష్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని గాజుల రామారంలో ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోద రమేష్ అధ్యక్షతన ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుండి నివసిస్తున్న షెడ్యూల్డ్ కులాల ప్రజలకు పుట్టిన భూమిపై హక్కులు లేక , రాజకీయ రిజర్వేషన్ లేక, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన సౌలభ్యం కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో సగం భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలకు రాజ్యాంగపరమైనహక్కులువిద్యా,ఉద్యోగ,ఉపాధిరాజకీయపరమైన రిజర్వేషన్లు ,నివాసం ఉంటున్న ఇంటిపై, సాగు భూములకు హక్కులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో అన్యాయం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాలకు జరుగుతున్న



అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచెలంచెలుగా ఉద్యమం నిర్మాణంజరుగుతుందని తెలియజేశారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కంటే అత్యధికంగా అభివృద్ధిలో వెనుకబడ్డది ఎస్సీ కులాలేననిఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ఎస్సీ కులాలంతా ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు అతి .అతి త్వరలోనే రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకపోవడానికి సమయం అవుతున్నట్లు తెలియజేశారు.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ ,రాష్ట్ర కన్వీనర్ మార్షల్ దుర్గ నగేష్,కన్వీనర్ అవిలయ్య, బాలరాజు,గౌడ ఐలయ్య,డాక్టర్ ఏ జేమ్స్,డాక్టర్ భూదాల అమర్నాథ్ ,సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్,సుశీల కుమారి,బహుజన కళాకారుడు శంకర్,ఆర్ఎం రాజు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నల్లా కనెక్షన్ల పై ప్రత్యేక దృష్టి సారించాలి

**-నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్**




**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 25( ప్రజాజ్యోతి):** అక్రమ నల్లా కనెక్షన్ల పై ప్రత్యేక దృష్టి సారించి,వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శనివారం ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో నగర మంచి నీటి సరఫరా, సప్లై లో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కారం, అక్రమ నల్లా కనెక్షన్లు, లీకేజీల నివారణ, కమర్షియల్, రెసిడెన్షియల్ నల్ల కలెక్షన్ల గుర్తింపు, రిజర్వాయర్ల సప్లై వారిగా వాటి వివరాల సేకరణ, డబుల్ నల్ల కనెక్షన్ల వివరాలు, నల్లా కనెక్షన్ల ఆన్ లైన్ ప్రక్రియ, వీధి దీపాల నిర్వాహణా, వాటి సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అధికారులు సిబ్బంది తో కమీషనర్ సుదీర్ఘంగా చర్చించారు. విలీన గ్రామాల డివిజన్లతో సహా నగర వ్యాప్తంగా ఉన్న నల్లా కనెక్షన్ల వివరాలను అడిగి తెలుసుకొని, పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ.నగరపాలక సంస్థ పరిధిలో మంచి నీటి నల్లా కనెక్షన్ల వివరాల సేకరణ పై ప్రత్యేక సర్వే చేపట్టాలని ఆదేశించారు. రిజర్వాయర్ల పరిధిలోని సప్లైల వారిగా కమర్షియల్, రెసిడెన్షియల్, డబుల్ నల్లా కనెక్షన్లను ట్యాప్ నెంబర్ల ప్రకారం వివరాలను సేకరించాలన్నారు. నల్లా కనెక్షన్ పొందిన ప్రకారం ఇంచుల వారిగా వివరాలను సేకరించి పూర్తి వివరాలను ఫ్లార్మాట్ ప్రకారం వారం రోజుల్లో అందించాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ నల్ల కనెక్షన్ చూపించి కమర్షియల్ గా వాడుతున్న వాటిని గుర్తించడంతో పాటుఅక్రమ నల్లాలను కూడ గుర్తించి వివరాలు అందించాలన్నారు. ట్యాప్ నంబర్ లేకుండ నల్లా కనెక్షన్ ఉంటే అక్రమ నల్లాగా గుర్తించి వాటిని రెగ్యులరైజ్ చేసుకోవడాని నోటీసులు అందించాలని అన్నారు. అక్రమ నల్ల కనెక్షన్ల ఉన్న వాటికి సరైన డాక్యుమెంట్ సమర్పించి వాటిని రెగ్యులరైజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. రెగ్యులరైజ్ చేస్కోని అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించేందుకు చర్యలు తీస్కోవాలని అన్నారు. ఒక ఇంచ్ నల్లా కనెక్షన్ పొంది ఆఫ్ ఇంచ్ నల్లా కనెక్షన్ పొందినట్లు ఉంటే అలాంటి వాటి పై ప్రత్యేక దృష్టి పెట్టి కనెక్షన్ పొందిన ప్రకారం పన్నులు విధించాలని ఆదేశించారు. నల్లా పన్నులు బకాయి దారుల పై దృష్టి పెట్టి నల్లా పన్ను బకాయిలను వసూలు చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. బకాయి చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి బకాయి చెల్లించకుంచే టాప్ కనెక్షన్లు తొలగించేలా చర్యలు తీస్కోవాలని అన్నారు. ప్రధాన అక్రమ నల్లాలను గుర్తించి అలాంటి వాటిని తోలగించాలని అన్నారు. రెసిడెన్షియల్ నల్లా కనెక్షన్ పొంది కమర్షియల్ అయితే వాటిని కమర్షియల్ కిందిక మార్చాలన్నారు. విలీన గ్రామాల డివిజన్లతో సహా నగర వ్యాప్తంగా నల్లా కనెక్షన్ల వివరాలను సేకరించి ఆన్ లైన్ లో లేని వాటిని ఆన్ లైన్ చేసేలా తగిన చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. నల్లా ఆన్ లైన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతే కాకుండా నగర వ్యాప్తంగా వీది దీపాల నిర్వాహణా సమక్రమంగా చేపట్టాలన్నారు. నగర ప్రజలకు సప్లై సమయం ప్రకారం తాగు నీటిని సరఫరా చేయడంతో పాటు నగర వ్యాప్తంగా ఎక్కడ లీకేజీలు ఉన్న వెంట వెంటనే అరికట్టి నీరు వృధా కాకుండా అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ యాదగిరి, సంజీవ్ కుమార్, డీఈలు ఓం ప్రకాష్, లచ్చిరెడ్డి, దేవేందర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్ ఏఈలు, లైన్ మెన్లు, పిట్టర్లు, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలి

**జిల్లా వైద్యాధికారి ఎస్ రజిత**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్లజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఎల్లారెడ్డిపేట మండలంలో రాచర్ల గుండారం గ్రామంలో గల ఆర్ఎంపి చికిత్స కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు,



ఆర్.ఎం.పి( ప్రాథమిక చికిత్స కేంద్రం) మూసి వేశారు మండలంలో గల ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఎలాంటి మందులు ఇంజక్షన్ లు గ్లూకోజ్ లు పెట్ట రాదని ఈ నిబంధనలు అతిక్రమించి వైద్యం చేసినయెడల వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు .ప్రైవేట్ ఆసుపత్రి కి వెళ్ళి ఆర్ఎంపీ చికిత్స చేసిన బాలుడు హిమాన్స్ నీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పరామర్శించారు బాలుడు ఆరోగ్యం నిలకడగా ఉందని ఇలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకా అధికారి డాక్టర్ సంపత్, మహేష్ గౌడ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకేజగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్25,ప్రజాజ్యోతి**వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ భాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షర్హులేనని, జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు.



శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల సంక్షేమ చట్టం అవగాహన ప్రచార పత్రిక లను ఆర్డీవో ఆవిష్కరించారు. అనంతరం వృద్ధుల కేసుల విచారణ నిర్వహించారు.సంరక్షణ చట్టం కింద పెట్టిన కేసుల్లో కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేటకు చెందిన కముటము మల్లయ్య, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మిబాయి, జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన ఆలకుంట ఎంకవ్వ ల కుమారులు, కోడళ్ళు, కూతుర్లను ఆర్డీవో విచారించారు.వారి కుమారుల నుంచి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలింగ్ అధికారి హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు. ఈ విచారణల్లో ఏ.వో.రవికాంత్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ ప్రతినిధులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెలముల ప్రకాష్ రావు, ఎఫ్. ఆర్. వో. కొండయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పద్మజ పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పాక్స్ చైర్మెన్

**జగిత్యాల,ప్రతినిధి అక్టోబరు 25,(ప్రజాజ్యోతి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం లోని హనుమజీపేట, పోరండ్ల - బాలపల్లి ,గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఫ్యాక్స్ అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మైహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యము మద్దతుధరగ్రేడు ఏ రూ 2389/-సాధారణం రూ2369/-అని ప్రభుత్వ నాణ్యత ప్రమాణాల ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు పొందాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో సంఘ పాలక వర్గ సభ్యులు బేతి రాజవ్వ లక్ష్మరెడ్డి , పోరండ్ల మాజీ సర్పంచ్ లు పొగల్ల సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి , బొడ్డు దామోదర్ ,సంఘ కార్యదర్శి గాజంగి వేణు సంఘ సిబ్బంది నవీన్ , మల్లేశం ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వానాకాల వరి కోతలు తీసుకోవలసిన జాగ్రత్తలు

## బీర్ పూర్ మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి పలు సూచనలు

**బీర్ పూర్, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి):** బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి ఆధ్వర్యంలో వానాకాలం వరి పంట కోతలపై తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు, హార్వెస్టర్ యజమానులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారి తిరుపతి మాట్లాడుతూ వరిని సాగు చేయడం ఒక ఎత్తు అయితే కోతల సమయంలో కాపాడుకోవడం మరో ఎత్తు. వరి పైరు తూరిపోకుండా సరైన సమయంలో కోతలు చేపడితే దిగుబడి అధికంగా వస్తుంది అని అన్నారు.బీర్ పూర్ మండల ఎంపీడీవో. భీమేష్ మాట్లాడుతూ హార్వెస్టర్ యజమానులు పంట కోసేటప్పుడు వ్యవసాయ అధికారులు చెప్పిన సాంకేతిక సలహాలు, సూచనలు పాటించి నాణ్యమైన వడ్లు వచ్చేలా రైతులకు తూర్పార పట్టే ఇబ్బందులు లేకుండా చూడాలని తెలుపడం జరిగింది.**వరి కోత యంత్రం – జాగ్రత్తలు:** -వరి పూర్తిగా పండిన తర్వాతే కోత కోయాలి, తద్వారా మలినాలను నివారించవచ్చు.- కోత యంత్రాన్ని ఉపయోగిస్తున్నప్పుడు, బ్లోవర్ ఆన్‌లో ఉండాలి- యంత్రం యొక్క ఆర్పిఎం 19–20 కంటే ఎక్కువగా ఉండాలి-గేర్ స్పాట్‌ను ఎ2 నుండి బి1 కి సెట్ చేసి, కోత కొనసాగించాలి- కోత సమయంలో యంత్ర వేగాన్ని స్థిరంగా ఉంచాలిబీ వేగాన్ని పెంచవద్దు లేదా తగ్గించవద్దు-



యంత్రం యొక్క క్లీనర్‌ను శుభ్రం చేయండి మరియు భాగాలను తరచుగా జల్లెడ పట్టండి- వరి తడిగా ఉన్నప్పుడు కోయకండిబీ ధాన్యం ఎండినప్పుడు కోయండి- కోత తర్వాత, శుభ్రం చేసిన ధాన్యాన్ని నేరుగా సంచుల్లో నింపాలి, అది నేలపై పడకుండా జాగ్రత్త వహించాలి.ఈ జాగ్రత్తలను పాటించడం ద్వారా, పొల్లు పొట్టు, మట్టి, గులకరాళ్ళు లేదా గడ్డి వంటి మలినాలు లేకుండా అధిక-నాణ్యత గల ధాన్యాన్ని పొందవచ్చుఈ కార్యక్రమంలో లో బీర్ పూర్ మండల ఏఈఓ లు అయ్యోరీ వినోద్, వద్దూరి శిరీష మరియు వివిధ గ్రామాల రైతులు, హార్వెస్టర్ యజమానులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం గుంతలను పూడ్చిన యువకులు

**జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):** అధికారులు, ప్రభుత్వం రోడ్లను బాగుచేయరని అనుకున్నారో ఏమో...తామేసొంత డబ్బులతో రోడ్డపై ఏర్పడ్డ గుంతలను పూడ్చుదామని నడుంకట్టారు.



దుంపేట గ్రామంలోని కొంత మంది యువకులు ,ఇసుక, సిమెంట్, కంకర తీసుకువచ్చి వారే స్వయంగా దుంపేట, కథలాపూర్ గ్రామాల మధ్య గల వరద కాలువపై ఏర్పడిన గుంతలను పూడ్చివేశారు. కథలాపూర్ వేములవాడ వెళ్లే ప్రధాన రహదారిలో దుంపేట వరద కాలువపై ప్రమాదకర గుంతలు ఏర్పడి ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇది గమనించిన దుంపేట గ్రామ యువకులు శ్రమదానం చేసి, రోడ్డుపై ఏర్పడిన గుంతలను సిమెంట్ ఇసుకతో పూడ్చివేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ కథలాపూర్ వేములవాడ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలతో నిత్యము ప్రమాదాలు జరుగుతున్నాయని దీంతో శ్రమదానం చేసి సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చినట్లు తెలిపారు. ప్రధాన రహదారిపై ఇంకా చాలా గుంతలు ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి కోరుట్ల నుండి వేములవాడ వరకు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను తక్షణమే పూడ్చాలని డిమాండ్ చేశారు, శ్రమదానం చేసిన యువకులను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో రమేష్, నగేష్, నితిన్, మారుతి, మధన్, కార్తీక్, అన్వేష్, మనోజ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# బస్సును ఢీకొన్న బైక్

**కొడిమ్యాల,అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి):** ఆర్టీసీబస్సునుబైక్‌ఢీకొన్నఘటనలోఓయువకునికి గాయాలయ్యాయి.స్థానిక ఎస్సై సందీప్ తెలిపిన వివరాల మేరకు బొల్లెంచెరువు



గ్రామానికి చెందిన కొంచెపు రాజు అనే యువకుడు మండల కేంద్రంలోని హెచ్ పీ పెట్రోల్ బంకులో నుండి తన వాహనంపై రోడ్డుపైకి అతివేగంగా,నిర్లక్ష్యంగా నడిపి ఆర్టీసీ బస్సును ఢీకొట్టగా రాజు తలకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగిందని,ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వం జాప్యం

**- నేల గడుస్తున్న గింజ కొనుగోలు చేసిన పాపాన పోలే**

**- దళారి చేతిలో పావుగా రైతన్న - తడిసిన ధాన్యంను కొనుగోలు చెయ్యాలని డిమాండ్- రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకుల నిరసన**

**మల్లాపూర్ అక్టోబర్ 25,ప్రజాజ్యోతి:**మొక్కజొన్న పంట కొనుగోలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని మాజీ జడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండి పడ్డారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యాడ్ లో మార్కెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన



కొనుగోలు కేంద్రంలో శనివారం రైతులతో కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించగా మక్కలకి లాకాలు వచ్చినప్పటికీ ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించని తీరుని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ రైతాంగం పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఎద్దేవా చేశారు. నేల గడుస్తున్నా మొక్కజొన్న పంట కొనుగోలు చేయడంలో ప్రభుత్వ జాప్యంతో రైతన్నలు దళారిని నమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని రైతాంగాన్ని నట్టేట ముంచుతుందని పేర్కొన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదనే నినాదంతో గెలిచిన ప్రభుత్వం రైతాంగానీ పక్కన పెట్టడం సమంజసం కాదని అన్నారు. కుండపోతగా కురుస్తున్న వర్షాలలో రైతన్న మొక్కజొన్న పంటని ఆరబెట్టుకోవడానికి నానా తంటాలు పడుతుంటే పండించిన పంటకి గిట్టుబాటు ధర రాక మేలురకం పంట మాత్రమే కొంటామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు మాట్లాడడంతో రైతన్న కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. తడిసిన ధాన్యం, నల్లపడిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలుపుతూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

**- జస్టిస్ బి.ఆర్. గవాయి పై దాడి అంటే "రాజ్యాంగం" పై జరిగినట్టే**

**- దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించం**

**కోరుట్ల ప్రతినిధి, అక్టోబర్ 25 ప్రజా జ్యోతి:** హైదరాబాద్ లో నవంబర్ 01న నడిబొడ్డున నిర్వహించే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ను విజయవంతం చేయండి అని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం



కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెట్టుపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ ఆత్మగౌరవం,కంటే తమకు ఏది ముఖ్యం కాదని, దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఆత్మగౌరవ విషయంలో రాజీ పడటమంటే ప్రాణం లేని నిర్జీవంతో సమానమని ఆయన అన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి పై జరిగిన దాడి దేశంలోని దళిత ప్రజలందరిపై జరిగిన దాడిగా చూస్తున్నామని, ఇది దేశ ప్రజాస్వామిక విలువలపై, రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని చెట్టుపల్లి లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్, 01,న హైదరాబాద్ నడిబొడ్డున నిర్వహించే దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను యావత్ దళితులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లక్ష్మణ్ పిలుపు నిచ్చారు. కోర్టులో విచారణ జరుగు తున్నప్పుడు "చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి" పై రాకేష్ కిషోర్ అనే అతను ఒక అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడని ఇది ఎంత బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని బార్ అసోసియేషన్ వారు రద్దు చేయాలని, వేను వెంటనే అతనిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, వి. హెచ్. పి. ఎస్, మంగ సాయి నిఖిల్, గట్ల సాయి ప్రసాద్, చిట్యాల రాజశేఖర్, గడ్డం ఎల్లయ్య, లక్ష్మణ్, సదుల మనోజ్, వొడ్నాల శ్రీనివాసరావు, ఇంతియాజ్, చెట్టుపెల్లి ఓం ప్రకాష్, ఫిరోజ్ బాబా, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

**-ఎస్సీ హాస్టల్ సంఘటనపై నిర్లక్షాన్ని కప్పిపుచ్చుకోవడానికి అధికారులు తలో మాట**

**-పూర్తి విచారణ చేపట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**జగిత్యాల రూరల్, అక్టోబర్25,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో ఎస్సీ వసతి గృహం లొ గురువారం ప్రమాదవశాత్తు విద్యుత్ హై పవర్ షాక్ తో మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన బొల్లె హిమేష్ చంద్ర గాయపడగా సంఘటన స్థలానికి వెళ్ళిన ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘటన వివరాలు తెలుసుకొని అధికారుల నిర్లక్ష్యం





పరివేక్షణ లోపం వల్లే ఈ సంఘటన జరిగింది బాలునికి మెరుగైన వైద్యం అందించి ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరించాలని కోరారు అలాగే హాస్టల్ పైన హై పవర్ కేబుల్ సరఫరా ఉండడంతో ఈ ఘటన జరిగిందని తక్షణమే ఆ కరెంటు టవర్ ని తొలగించాలి లేదా హాస్టల్ ని అక్కడినుండి మరొక చోటకి తరలించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసి సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ధూమాల గంగారం, ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదు

- అరుగలం పండించిన పంట దళారుల పాలు అయ్యే పరిస్థితి
- క్వింటల్ మొక్కజొన్న కి రూ. 500/-నష్టం ఏర్పడుతుంది
- జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**జగిత్యాల రూరల్, అక్టోబర్ 25,ప్రజాజ్యోతిః**
జగిత్యాల మండలం మోరపల్లి గ్రామంలో పర్యటించిన తొలి జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్.దావ వసంత మాట్లాడుతూ పేదల అభివృద్ధిని, సంక్షేమం కాంక్షించాల్సిన ముఖ్యమంత్రి కి ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల కనీసం సోయి లేకపోవడం విచారకరం.రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కు చిత్తశుద్ధి లేదు. మొక్కజొన్న కొనుగోలు సమయం వచ్చిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన లేని పాలన సాగుతుంది. ఆరుగాలం కష్టపడి పనిచేస్తే ఇవాళ దళారుల దగ్గర రైతు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. 2400/- మద్దతు ధర ఉంటే 1850/- కి రైతు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది.సగటున క్వింటల్ కి రూ. 500/- నష్ట పోయే పరిస్థితి ఏర్పడింది.పంటకు యూరియా బస్థాలా కొరత ఏర్పడింది.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నేటికీ ఒక బస్తా మక్కలు కొనుగోలు చెయ్యలేదు.18 క్వింటాల్లా పరిమితి నిబంధన ఎందుకు? పండించిన పంటా అమ్ముకునేందుకు నిబంధనలు పెట్టడం విచారకరం.దేశానికి అన్నం పెట్టె రైతన్న క్యాతిని ప్రపంచపటంలో నిలిపిన ఘనత కేసీఆర్ ది.గత బిఆర్ఎస్ పాలనలో భూమికి బరువాయ్యే పంట పండుతుంది అంటే ఆ ఘనత కేసీఆర్ కే దక్కింది.తెలంగాణ ను రైస్ బౌల్ గా నిలిపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వండి కేసీఆర్ ది.రైతు బంధు, 24 గంటల కరెంట్, రైతు భీమా తో పాటు కరోనా కష్ట కాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైరులను ఆదుకున్న నేత కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం.కేసీఆర్ ప్రణాళికతో ముందు చూపుతో పంటల సాగు అంచనాతో రైతు కష్టాలను దూరం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం.ప్రభుత్వం నడుపుతున్ననే సోయి లేని సీఎం రేవంత్ రెడ్డి, రైతు జీవితాలను ప్రజలను ఆగం చేస్తున్నారు.సీఎం హెూదాలో ఉండి రైతుల గురించి సోయి లేకపోవడం విచారకరం.మద్దతు ధరతో ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం పై ఉంది.వర్షాలు పడే పరిస్థితి ఉన్న నేపథ్యంలో షరతులు లేకుండా కొనుగోలు చెయ్యాలని ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నాం.అకాల వర్షాలతో నష్టపోతే నష్టపరిహారంతో పాటు, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలి.రైతు ఇబ్బందులను కొనుగోలు కేంద్రానికి వెళ్లి తనిఖీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ కి, ప్రభుత్వ యంత్రంగానికి విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి నాయకులు కమలకర్ రావు గంగారావు కరుణాకర్ రావు గంగరెడ్డి శరత్ లింగారెడ్డి బేతి రాజీ రెడ్డి భూమా రాజాం శేఖర్ రాములు రైతులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విష ప్రచారాన్ని నమ్మవద్దు...

- రైతు సంక్షేమమే ధ్యేయం - ధాన్యం కొనుగోలులో కోతలు ఉండవు
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల ,అక్టోబర్ 25, ప్రజా జ్యోతి:**
ఏలాంటి విష ప్రచారాన్ని నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మండలంలోని ముత్యంపేట ,రామన్నపేట, నూకపల్లి ,మల్యాల గ్రామాలలో ఐకెపి ద్వారా నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి 2389 రూ,లు కామన్ గ్రేడ్ రకానికి 2369 రూ, లు ప్రభుత్వం అందిస్తూన్న కనీస మద్దతు ధరను రైతులు పొందాలన్నారు . నాణ్యత ప్రమాణాలు పాటించి రైతులు వరి ధాన్యం ను 17% లోపు తేమ వచ్చేలా ఆరబెట్టుకొని వరిదాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. ఏలాంటి విషయ ప్రచారాన్ని నమ్మవద్దని రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ధాన్యం కొనుగోలు లో ఎలాంటి కోతలు ఉండవని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, ఆర్.డి.ఓ మధుసూదన్, యం.పి.డి.ఓ స్వాతి, రెవెన్యూ పరిశీలకులు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి ,వెల్మ లక్ష్మారెడ్డి, మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, ఎంపీడీవో స్వాతి ,ఐకెపి ఎపిఎం దేవరాజ్ ,సి సి లు కృష్ణ మోహన్, చిన్న మల్లయ్య కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి ,మ్యాక లక్ష్మణ్, తాళ్ల హరినాథ్ ,దిండు ప్రవీణ్ కుమార్ ,శ్రీ కోట శ్రీకాంత్, నులుగొండ సురేష్ పాల్గొన్నారు.



# గంజాయి పట్టివేతఇద్దరు అరెస్ట్

**జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్25,ప్రజాజ్యోతి.**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని వెల్గొండ గ్రామ శివారులో గంజాయి తాగుతున్న ఇద్దరు యువకులను బుగ్గారం పోలీసులు పట్టుకున్నారు, ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన మోతే విగ్నేష్, మోతె ఇంద్రకిరణ్ అనే ఇద్దరు యువకులు గంజాయి తాగుతూ పట్టుబడగా, ఈ ఇద్దరు నుంచి 80 గ్రాముల గంజాయి పట్టుకొని, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. బుగ్గారం మండలంలో గంజాయి తాగిన, అమ్మిన, కలిగి ఉన్న చట్టపరంగా చర్యలు తీసుకుంటామని,గంజాయి గురించి సమాచారాన్ని పోలీసులకు అందించాలని ఎస్సై సతీష్ కోరారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):**
నగరంలోని ఉర్సు ప్రాంతంలోని శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం (నాగమయ్య గుడి) లో నాగుల చవితి సందర్భంగా శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగ దేవత పుట్ట వద్ద తెల్లవారు జామునుంచే భక్తుల సందడి కనిపించింది. పుట్టలో పాలు పోసి చల్లగా కాపాడాలంటూ వేడుకున్నారు. అధిక సంఖ్యలో స్థానికులు విచ్చేసి మొక్కిన మొక్కులు తీర్చుకొని వెళ్లారు. ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లమూడి శ్రీరాం శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు గావించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ నాగేంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో పి ప్రసాద్, దేవస్థానం ఫౌండర్ అండ్ చైర్మన్ తోట నర్సలింగం, ధర్మకర్తలు శంకేసి అనిల్ కుమార్, వనం వేణు, ఈదుల లావణ్య, విలాసాగరం సంధ్య, వడ్లకొండ జగన్నాథం మరియు కాంగ్రెస్ నాయకులు జినుక రమేష్, దాసి రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పై వ్యాసరచన పోటీలు

**–కొయ్యూరు ఎస్ఐ 2 రాజన్ కుమార్**




**మల్హార్, అక్టోబర్ 25 ప్రజాజ్యోతి** :పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా కొయ్యూరు ఎస్ఐ 2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్, దుబ్బపేట కెజీబీవి బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు

**మల్హార్, అక్టోబర్ 25 ప్రజాజ్యోతి :**
మండలంలోని కొయ్యూరులో శనివారం కొయ్యూరు ఎస్ఐ 2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో మంథిని - కాటారం ప్రదాన రహదారి పై పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. పలు అనుమానిత వాహనాలను నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారుల లైసెన్సులను ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపితే సీజ్ చేస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ మోసిన్, మాచర్ల మధుకర్, టీజీ ఎస్పీ స్టాఫ్, మోత్కూరి భూపాల్, త్రివాసు, శివ పాల్గొన్నారు.